ప్రజాశక్తి
ఆదివారం 13 ఏప్రిల్ 2025 పేజీలు 12

కర్నూలు నంద్యాల

‘ప్రథమం’లో కర్నూలు 8వ స్థానం

- ద్వితీయంలో 11వ స్థానంలో జిల్లా - మెరిసిన గురుకుల విద్యార్థులు
- నంద్యాలలో ప్రభుత్వ కళాశాలల హవా
- ప్రథమ సంవత్సరం 60, ద్వితీయ సంవత్సరం 79 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ప్రథమ సంవత్సరంలో కర్నూలు జిల్లా 8వ స్థాణంలో నిలిచింది. ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాల్లో మాత్రం 11వ స్థానంలో నిలిచింది. కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా గురుకుల విద్యాలయాలకు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. ఇంటర్మీమిడియట్ బోర్డు శనివారం ఇంటర్ పరీక్షాఫలితాలను విడుదల చేశారు. ఈ ఫలితాల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 20,427 మంది విద్యార్థులు పరక్షలు రాయగా ఇందులో 14860మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 73శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఇంటర్ద్వితీయసంవత్సరంలో 18093 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 14967 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. 83శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. గురుకుల విద్యాలయాల్లో ప్రథమ సంవత్సరంలో 92 శాతం, ద్వితీయసంవత్సరంలో 97శాతం ఉత్తీర్ణత శాతం, ఎపి సాంఘికసంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ప్రథమంలో 91శాతం, ద్వితీయంలో 97శాతం ఉత్తీర్ణతశాతం నమోదు అయ్యింది. బిసి సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ప్రథమంలో 99శాతం, ద్వితీయ సంవత్సరం 98శాతం ఉత్తీర్ణతనమోదు అయ్యింది.

మేనేజమెంట్లవారీగా ఉత్తీర్ణత శాతం వివరాలు

మేనేజ్‌మెంట్	ప్రథమ సంవత్సరం	ద్వితీయ
1 ప్రభుత్వ	49	65
2.రెసిడెన్సియల్	92	97
2.ఎపిసోషల్‌వెల్ఫేర్	91	97
4.మోడల్‌స్కూల్స్	62	74
5 బిసి వెల్ఫేర్	99	98
6.కెజిబివి	66	84
7.ఎయిడెడ్	60	74
8.ప్రైవేట్	78	87

ఉపాధ్యాయ ఉద్యమ కేంద్రం యుటిఎఫ్ భవన్

- నేడు కర్నూలు జిల్లా కార్యాలయం ప్రారంభం

ఉపాధ్యాయ ఉద్యమంలో యుటిఎఫ్ పాత్ర ఎంతో కీలకమైంది. సమైక్య ఉద్యమం కోసం యుటిఎఫ్ ఆవిర్భవించింది. ఆదివారం సి క్యాంపు, నంద్యాల చెక్‌పోస్టు సమీపంలో యుటిఎఫ్ జిల్లా కార్యాలయం ప్రారంభం కానుంది.

వార్త 3వ పేజీలో

బాలానందన్ స్ఫూర్తితో

కార్మికోద్యమం బలోపేతం

కార్మిక ఉద్యమానికి దిక్సూచిగా నిలిచి, నీతి నిజాయితీకి మారుపేరుగా అయిన బాలానందన్ అడుగుజాడల్లో పయనించి కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎ.గఫూర్ సూచించారు. శనివారం కర్నూలు కొత్త బస్టాండ్ సమీపంలోని ఎస్ఎస్ ఫంక్షన్ హాలులో 12, 13 తేదీల్లో నిర్వహించే సిఐటియు ప్రాంతీయ వర్క్‌షాపును ఎంఎ.గఫూర్ ప్రారంభించారు. ముందుగా ఉమ్మడి కర్నూలు జిల్లా సిఐటియు సీనియర్ నాయకులు తోట మద్దులు సిఐటియు జెండాను ఆవిష్కరించారు.

వార్త మెయిన్‌లో...

అధ్యయనం అధ్యాపనం సామాజికస్పృహ

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
కర్నూలు జిల్లా.

ఆహ్వానము
జిల్లా కార్యాలయ భవన ప్రారంభోత్సవ సభ మరియు ప్రాంతీయ చైతన్య సదస్సు

2025 ఏప్రిల్ 13 ఆదివారం ఉదయం 10 గం॥లకు యుటియఫ్ జిల్లా కార్యాలయం, సోమిశెట్టి నగర్, కర్నూలు.

కార్యక్రమం :

ఉ॥ 10గం॥ లకు : యుటియఫ్ రాష్ట్ర నాయకులచే నూతన భవన ప్రారంభం
నిర్వహణ : శ్రీ యు.ఆర్.ఏ.రవికుమార్ యుటియఫ్ జిల్లా అధ్యక్షులు
: శ్రీ బి. నవీన్‌పాటి యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి
ఉ॥ 10.30 గం॥ లకు : సభ మరియు సదస్సు
ఆహ్వానం : శ్రీ బి. లక్ష్మిరాజా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి
సభాధ్యక్షులు : శ్రీ కె. సురేష్ కుమార్ యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు

అంశం:
విద్యారంగ సవాళ్ళు - కర్తవ్యాలు
శ్రీ ఎన్. వెంకటేశ్వర్లు
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

అంశం:
పి.ఆర్.సి., ఆర్థిక బకాయిల-సాధన కర్తవ్యాలు
శ్రీ కె.ఎస్.ఎస్. ప్రసాద్
యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

వందన సమర్పణ : శ్రీ ఎస్.జయచంద్రారెడ్డి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి

ఉపాధ్యాయులు, విద్యారంగ శ్రేయోభిలాషులందరూ ఆహ్వానితులే
మధ్యాహ్నం 1.30 గం॥లకు భోజన సదుపాయం

ఉద్యమాభినందనలతో......
యుటియఫ్ భవన నిర్మాణ నిర్వహణ కమిటీ, కర్నూలు జిల్లా
మరియు యుటియఫ్ నంద్యాల, కడప, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు

'విశ్వనారాయణ' విజయభేరి

ప్రజాశక్తి - ఆదోని

ఇంటర్మీడియట్ ఫలితాల్లో విశ్వనారాయణ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. శనివారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో పట్టణంలోని విశ్వ నారాయణ జూనియర్ కళాశాల సీనియర్ ఎంపిసి విద్యార్థి గౌస్ బాష 980/1000, మహిమ కుమారి 929/1000, నిహారిక 925/1000, కె.నాగప్రణవ్ 911/1000 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం విద్యార్థిని అంబిక 447/475 సాధించి మొదటి స్థానంలో నిలిచారు. పి.తేజస్విని 441/475, ఎస్.జీషన్ ఖాద్రీ 435/475 మార్కులు సాధించారు. విశ్వనారాయణ ఒకేషనల్ విద్యార్థులు మొదటి సంవత్సరంలోనే ముగ్గురు స్టేట్ ర్యాంకులు సాధించారు. 493/500 సుజాత నర్సింగ్‌లో మొదటి స్థానం సాధించగా, దివ్య 491/500 మార్కులతో రెండోస్థానం సాధించారు. మూడో స్థానంలో మాకల్పవల్లి 480/500, ఎం.శాంతి 487/500, జి.శిరీష 481/500, పి.రోజా 479/500 మార్కులు సాధించారు. ఒకేషనల్ కోర్సులు ఈ సంవత్సరమే ప్రారంభించగా మొదటి సంవత్సరంలోనే అత్యుత్తమ ఫలితాలను సాధించి 98 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. స్టేట్ ర్యాంకు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ మల్లికార్జున అభినందించారు. యాజమాన్యం విద్యార్థులను, సిబ్బందిని అభినందించి మిఠాయిలు పంచి బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు.

'నారాయణ' జయకేతనం

ప్రజాశక్తి - ఆదోని

ఇంటర్ ఫలితాల్లో నారాయణ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఆదోని నారాయణ విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. ఈ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం మిఠాయిలు, పుష్పగుచ్ఛంతో సన్మానించి, అభినందించింది. ఈ సందర్భంగా కళాశాల డీన్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. జూనియర్ ఎంపిసి విభాగంలో పి.రూప 466/470, కె.హిమ బిందు 464/470, కె.ప్రవల్లిక 463/470, సారియ అంజుమ్ 463/470, చంద్రకళ 462/470, ఎన్.తేజర్ 462 మార్కులు సాధించారు. 460 మార్కులకు పైగా 12 మంది, 450కి పైగా 28 మంది మార్కులు సాధించారు. జూనియర్ బైపిసి విభాగంలో కె.యశోద 433/440, కె.సాయి వర్షిని 432/440, అలాగే 430 మార్కులకు పైగా ఆరుగురు, 420కి పైగా 11 మంది మార్కులు సాధించారు. సీనియర్ ఎంపిసి విభాగం బి.జయశ్రీ 988/1000, ఆర్ఫియా మహేక్ 985/1000, 970 మార్కులకు పైగా 8 మంది సాధించారు. సీనియర్ బైపిసి విభాగంలో నాజ్నీన్ ఫజల్ 988/1000, ఆర్ఎమ్‌డి.సైఫ్ 987, అస్మా పర్వీన్ 983/1000, 980 మార్కులకు పైగా నలుగురు, 970 మార్కులకు పైగా ఆరుగురు సాధించారు. డిజిఎం పి.గోవర్ధన్ రెడ్డి, డీన్ ఆంజనేయ రెడ్డి, ప్రిన్సిపల్ సుబ్బరాయుడు, ఎస్వీ.రమణారెడ్డి, ఎడి.ఈరన్న, తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కస్తూరిబా పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - నందవరం

ఇంటర్ ఫలితాల్లో నందవరం కస్తూరిబా పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. శనివారం ప్రిన్సిపల్ శైలజ మాట్లాడారు. విద్యార్థిని సరస్వతి ఎంపిసి గ్రూపులో 449 మార్కులు సాధించి ప్రతిభ కనపరిచారని తెలిపారు. కె.నందిని 401 మార్కులు సాధించినట్లు చెప్పారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్‌లో బి.రామేశ్వరి 917, మణికుమారి 821 మార్కులతో ప్రతిభను కనబరిచారని తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ఏడుగురు విద్యార్థులు పరీక్షలు రాయగా ఏడుగురూ ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు.

'శ్రీసుజయీంద్ర' విజయ దుందుభి

ప్రజాశక్తి - మంత్రాలయం

ఇంటర్మీడియట్ పలితాల్లో శ్రీరాఘవేంద్రస్వామి మఠం నిర్వహణలో ఉన్న శ్రీసుజయీంద్ర జూనియర్ కళాశాల విజయ దుందుభి మోగించింది. శనివారం ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలపై కళాశాల కరస్పాండెంట్ రవీంద్ర హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 80 మంది, రెండో సంవత్సరంలో 79 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. మొదటి సంవత్సరం 70 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 71 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఇందులో ఎంపిసి గ్రూపులో ఎం.అమృత 959/1000 మార్కులతో మొదటి స్థానంలో, కె.సుప్రిత 932/1000 మార్కులతో రెండో స్థానంలో నిలిచినట్లు చెప్పారు. బైపిసిలో పి.సాయివైష్ణవి 926/1000, డి.ఉమాభారతి 909/1000 మార్కులతో కళాశాలకు గుర్తింపు తెచ్చారని తెలిపారు. మొదటి సంవత్సరం ఎంఇసి గ్రూపులో కె.రాకేష్ 448/470 మార్కులతో మొదటి స్థానంలో నిలవగా, ఎంపిసిలో 448/470 మార్కులు సాధించి కె.జీవని రెండో స్థానంలో నిలిచినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా అడుగులు వేస్తామని కరస్పాండెంట్ రవీంద్ర తెలిపారు.

కస్తూరిబా, జూనియర్ కళాశాల ప్రతిభ

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని కస్తూరిబా విద్యార్థినులు ఇంటర్మీడియట్‌లో మంచి ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్‌లో 14 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా 12 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ ఇంటర్‌లో 21 మంది విద్యార్థులకు గానూ 12 మంది ఉత్తీర్ణత సాధించారని కెజిబివి ప్రిన్సిపల్ సౌజన్య శనివారం తెలిపారు. ద్వితీయ ఇంటర్ విద్యార్థిని వెన్నెల 879 మార్కులు, ప్రథమ ఇంటర్ విద్యార్థిని స్వప్న 422 మార్కులు సాధించి ప్రథమ స్థానాల్లో నిలిచారు. ఈ ఏడాది కూడా చిప్పగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ ఇంటర్‌లో 69 మంది విద్యార్థులు రాయగా 21, ప్రథమ సంవత్సర ఇంటర్‌లో 44 విద్యార్థులు రాయగా, ఐదుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ వరదరాజులు తెలిపారు.

ఎపి మోడల్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గోనెగండ్ల

ఇంటర్మీడియట్ ఫలితాల్లో గోనెగండ్ల ఎపి మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ షాహినా పర్వీన్ శనివారం తెలిపారు. ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలను 113 మంది రాయగా 80 మంది ఉత్తీర్ణులు కాగా 71 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపిసి గ్రూపులో సి.మహేంద్ర 974, ఎం.సంధ్య 974, కె.అనిత 970 మార్కులు, బైపిసి గ్రూపులో బి.శ్రీజ 974, సిఇసి గ్రూపులో ఎ.వైశాలి 934 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. ఫస్ట్ ఇయర్ పరీక్షలను 126 మంది రాయగా 57 మంది ఉత్తీర్ణులు కాగా, 45 శాతం ఉత్తీర్ణత సాధించారు. జూనియర్ బైపిసిలో సి.చంద్రకళ 416, డి.సనాఫ్ 405 మార్కులు, జూనియర్ ఎంపిసిలో శిల్పా 439, కె.ఇందు 435, కె.సోని 430 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాలు కొంత తగ్గినప్పటికీ తమ కళాశాల బోధన సిబ్బంది సహకారంతో సెకండ్ ఇయర్ ఫలితాల్లో 71 శాతం ఉత్తీర్ణత సాధించి, వివిధ గ్రూపుల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపల్ షాహినా పర్వీన్ అభినందనలు తెలిపారు.

కస్తూరిబా విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - హొలగుంద

ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండలంలోని కస్తూరిబా విద్యార్థినులు ప్రతిభ కనబరిచా రు. ద్వితీయ సంవత్సరం ఇంటర్‌లో 11 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా ఐదుగురు ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ ఇంటర్‌లో 10 మంది విద్యార్థులకు గాను ముగ్గురు ఉత్తీర్ణత సాధించారని కెజిబివి ప్రిన్సిపల్ పద్మావతి శనివారం తెలిపారు. ద్వితీయ ఇంటర్ విద్యార్థిని లక్ష్మి వెంకటేశ్వరి 781 మార్కులు, ప్రథమ ఇంటర్ విద్యార్థిని మాధవి 337 మార్కులు సాధించి ప్రథమ స్థానాల్లో నిలిచారు.

కోసిగి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కోసిగి

రాష్ట్రవ్యాప్తంగా వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో కోసిగి మండల విద్యార్థులు మంచి ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపల్స్ లక్ష్మీదేవి, సమీరా రెడ్డి తెలిపారు. శనివారం వారు మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 64 మంది ఉత్తీర్ణులు కాగా 30.77 శాతం, ద్వితీయ సంవత్సరంలో 168 మందికి గాను 79 మంది ఉత్తీర్ణులై 47.02 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం బైపిసిలో సంధ్య 396, ఎంపిసి గ్రూపులో అంజలి 416, హెచ్ఇసిలో మహాలక్ష్మి 431 మార్కులతో ప్రతిభ చాటారని చెప్పారు. హెచ్ఇసిలో మేఘన 422 మార్కులు సాధించినట్లు తెలిపారు. సీనియర్ బైపిసిలో రాకేష్ 948 మార్కులు, హేమలత 919 మార్కులు సాధించినట్లు చెప్పారు. అలాగే మోడల్ స్కూల్‌లో మొదటి సంవత్సరం 59 మంది విద్యార్థులకు గాను 44 మంది ఉత్తీర్ణులై 74.57 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 52 మందికి గాను 44 మంది ఉత్తీర్ణులై 84.61 శాతం వచ్చిందన్నారు. మొదటి సంవత్సరం సిఇసిలో జె.శారద 445, ఎంపిసిలో వెంకటలక్ష్మి 439, బైపిసిలో రమాదేవి 398 మార్కులు సాధించినట్లు తెలిపారు. సీనియర్ బైపిసిలో నందిని, వెంకటేష్ 919, ఎంపిసిలో సంగీత 916, సిఇసిలో సాయి జ్యోతి 914 మార్కులు సాధించినట్లు చెప్పారు.

దీక్ష జూనియర్ కళాశాల జయభేరి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఇంటర్ ఫలితాల్లో దీక్ష జూనియర్ కళాశాల విద్యార్థులు జయభేరి మోగించారు. శనివారం వెలువడిన ఫలితాల్లో ప్రతిభ కనబరిచి పట్టణంలో అగ్రస్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ తిరుమలరెడ్డి మాట్లాడారు. సీనియర్ బైపిసిలో 90 శాతం ఉత్తీర్ణత సాధించామని, ఎంపిసి లో 82 శాతం ఉత్తీర్ణత సాధించామని తెలిపారు. సిఇసిలో 76 శాతం ఉత్తీర్ణత సాధించామని, ప్రథమ సంవత్సరం బైపిసిలో 82 శాతం, ఎంపిసిలో 76 ఉత్తీర్ణత శాతం సాధించి పట్టణంలో అగ్రస్థానంలో నిలిచినట్లు చెప్పారు. టౌన్ టాపర్లుగా ద్వితీయ సంవత్సరానికి చెందిన హెచ్.తాసిన్ ఖతున్ సిఇసిలో 965 మార్కులతో, ప్రథమ సంవత్సరంలో సిఇసిలో ఎస్‌టి.ఆరా 465 మార్కులతో, ద్వితీయ సంవత్సరం లో ఎం.జీవిత ఎంపిసిలో 981 మార్కులు సాధించి నట్లు తెలిపారు. బి.హర్షిని బైపిసిలో 968 మార్కుల తో, ప్రథమ సంవత్సరంలో పి.మేఘన ఎంపిసిలో 464 మార్కులతో, జి.సిరి బైపిసిలో 433 మార్కుల తో పట్టణ టాపర్లుగా నిలిచినట్లు చెప్పారు. ద్వితీయ సంవత్సరంలో 950 కంటే 13 మందికి, 900 కంటే 30 మందికి, డిస్టింక్షన్ 79 మందికి, ఫస్ట్ క్లాస్ 165 మంది సొంతం చేసుకున్నారని తెలిపారు. అలాగే ప్రథమ సంవత్సరంలో 450 కంటే 8 మంది, 400 కంటే 60 మంది, డిస్టింక్షన్‌లో 92 మంది, ఫస్ట్ క్లాస్‌లో 155 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు దీక్ష కళాశాల సిఇఓ బి.తిరుమలరెడ్డి, కళాశాల సిఓఓ బి.సుజనా రెడ్డి అభినందనలు తెలిపారు.

టాపర్లను అభినందిస్తున్న అధ్యాపక బృందం

గ్రామీణ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మండలంలోని కందనాతి గ్రామానికి చెందిన విద్యార్థి చాకలి ప్రవీణ్ కుమార్ బైపిసిలో 1000 మార్కులకు గాను 982 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. ఈ విద్యార్థి ఎమ్మిగనూరు బిగ్ టివి విలేకరి కందనాతి నాగరాజ్ కుమారుడు. ప్రవీణ్ కుమార్ అన్నమయ్య జిల్లాలోని కెవి.పల్లె మండలం గ్యారంపల్లి ఎపిఆర్‌జె కళాశాల (బాలుర) 982 మార్కులతో కళాశాలలో మూడో స్థానంలో నిలిచారు. విద్యార్థి ప్రవీణ్ కుమార్‌ను శనివారం స్థానిక మీడియా సంఘాలు అభినందించాయి.

ఆదోని ఎమ్మెల్యే పద్ధతిగా మాట్లాడాలి : వైసిపి

ప్రజాశక్తి - ఆస్పరి

ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి తోటి ఎమ్మెల్యేలతో పద్ధతిగా మాట్లాడడం నేర్చుకోవాలని వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడిసె మహానంది తెలిపారు. శనివారం ఆస్పరిలో ఆయన మాట్లాడారు. ఈనెల 8న కర్నూలులో జరిగిన డిఆర్‌సి సమావేశంలో ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి నియోజకవర్గంలోని నీటి సమస్యపై మాట్లాడుతుండగా ఆదోని ఎమ్మెల్యే 'ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం ఏం చేసింద'ని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని విమర్శించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం చేపట్టి పది నెలలు గడిచినా ఏ పథకాన్నీ అమలు చేయకపోవడం విచారకరమని తెలిపారు. ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి విద్యావేత్త అని, ఆయన ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడితే వైసిపి నాయకులు, కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. **ఆలూరు**లో వైసిపి ఎస్సీ సెల్ జిల్లా నాయకులు పి.రాజు మాట్లాడారు. డిఆర్‌సి సమావేశంలో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షిపై ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. నియోజకవర్గంలోని తాగు, సాగు నీటి సమస్యపై జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి నిమ్మల రామానాయుడు, కలెక్టర్ రంజిత్ బాషాకు వివరిస్తుంటే మధ్యలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి కలుగజేసుకొని అసభ్య పదజాలంతో అహంకారంతో మాట్లాడారని తెలిపారు.

అంబేద్కర్‌లా విద్యలో విద్యార్థులు ఎదగాలి : ప్రధానోపాధ్యాయులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

విద్యార్థులు అంబేద్కర్‌లా విద్యలో ఎదగాలని ప్రధానోపాధ్యాయులు శాంతి రాజు తెలిపారు. శనివారం మాచుమాన్ దొడ్డి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంబేద్కర్ ఎన్నో ఇబ్బందులు పడి ఉన్నత చదువులు చదివారని తెలిపారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్ల బడుగు, బలహీన వర్గాలు నేడు ఉన్నత చదువులు చదవడానికి అవకాశం ఏర్పడిందని చెప్పారు. ఉపాధ్యాయులు ఈరేష, రాజు, అపర్ణ లత పాల్గొన్నారు.

'నోబుల్' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - ఆదోని

వృత్తి విద్య కోర్సుల ఫలితాల్లో నోబుల్ ఒకేషనల్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించారని కళాశాల కరస్పాండెంట్ సంగటి దేవదానం పేర్కొన్నారు. శనివారం కళాశాలలో విద్యార్థులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో నోబుల్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఉమ్మి ఐమాన్ రెండో సంవత్సరం ఫిజియోథెరపీలో రాష్ట్రంలోనే ద్వితీయ స్థానం (988/1000) సాధించారని చెప్పారు. నర్సింగ్ (ఎంపిహెచ్‌డబ్ల్యు)లో బి.ఆస్మా 963/1000, నర్సింగ్‌లో షమాబాను 953/1000, శర్ఫాన్ 950/1000, ఈ.రవి మెడికల్ ల్యాబ్ (ఎంఎల్‌టి)లో 940/1000, కె.భువనేశ్వరి 912/1000, పి.గౌషియా 911/1000 చొప్పున మార్కులు సాధించారని చెప్పారు. మొదటి సంవత్సరం ఎంపిహెచ్‌డబ్ల్యు నర్సింగ్ ఐషా సిద్ధికా, 493/500, బి.శ్రీలత 492/500 కె.పద్మావతి 490/500, మెడికల్ ల్యాబ్ (ఎంఎల్‌టి)లో కె.నిఖిత 488/500, ఎం.మల్లేశ్వరి 482/500, సి.దీపిక 481/500 మార్కులు సాధించి ప్రతిభ చూపారన్నారు. ఫిజియోథెరపీలో ఎస్ సానా తబసుమ్ 438/500, వడ్డే ఈరన్న 423/500, బి.వైష్ణవి 416/500 మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రిన్సిపల్ అబ్దుల్ బాషా, అధ్యాపకులు డాక్టర్ ఖాలిక్, డాక్టర్ సలోమి, ప్రీతి, స్రవంతి, సురేష్, త్యాగరాజు, సౌజన్య, విజయ కుమారి, రాజరంగా, రంగన్న పాల్గొన్నారు.

విజయకేతనం చూపుతున్న విద్యార్థులు

వైభవంగా రామలింగేశ్వరుని రథోత్సవం

ప్రజాశక్తి - కౌతాళం

తుంగభద్ర నదీతీరంలో వెలసిన శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మొట్టమొదటిసారిగా రథోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. దేవాలయం ధర్మకర్త మల్లికార్జున స్వామి మాట్లాడుతూ... భక్తుల సహకారంతో సుమారు రూ.36 లక్షల విరాళాలతో నూతనంగా రథాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పీఠాధిపతులు శ్రీచెన్న వీర మహా స్వాములు (పాల్తూరు), శ్రీమర్రి సిద్ధ లింగ శివచార్యులు (రౌడుకుందా), శ్రీమహాదేశ్వర స్వామి (హాల్వి) ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి, భక్త జనవాహిని మధ్య వైభవంగా రథోత్సవం నిర్వహించారు. ఆంధ్ర, కర్ణాటక నుంచి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. టిడిపి మంత్రాలయం ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు ఉలిగయ్యతో పాటు రెండు మండలాల ముఖ్యనాయకులకు ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాఘవేంద్ర రెడ్డి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత పీఠాధిపతులు నిర్వహించిన ప్రసంగంలో పాల్గొన్నారు. కౌతాళం మండలం నాయకులు చూడి ఉలిగయ్య, కోసిగి మండల నాయకులు ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, నాడిగినేని అయ్యన్న, సతీష్ నాయుడు, సురేష్ నాయుడు, నాడిగినేని తాయన్న, కోసిగి ఈరన్న, వెంకటపతి రాజు, తిప్పలదొడ్డి మల్లయ్య, మాలపల్లి లక్ష్మన్న, డాక్టర్ రాజనందన్, సౌద్రి బసవరాజు, రామలింగ, సిద్ధప్ప, గిరి, ముకన్నా, బసవ పాల్గొన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న నాయకులు

ఉపాధ్యాయ ఉద్యమ కేంద్రం యుటిఎఫ్ భవన్

- నేడు కర్నూలు జిల్లా కార్యాలయం ప్రారంభం

ఉపాధ్యాయ ఉద్యమంలో యుటిఎఫ్ పాత్ర ఎంతో కీలకమైంది. సమైక్య ఉద్యమం కోసం యుటిఎఫ్ ఆవిర్భావించింది. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఒక దిక్సూచిగా పని చేస్తోంది. కర్నూలు సి క్యాంపు, నంద్యాల చెక్‌పోస్టు సమీపంలో ప్రారంభం కానున్న యుటిఎఫ్ జిల్లా కార్యాలయం ఉద్యమ కేంద్రంగా మారనుంది. దశాబ్దకాలం పాటు ఉద్యమ నిర్మాతలు చేసిన కృషి నేడు (13-04-2025 ఆదివారం) ఫలించనుంది. ఈనేపథ్యంలో ప్రజాశక్తి ప్రత్యేక కథనం....

ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్... సమకాలీన ఉపాధ్యాయ ఉద్యమంలో దిశానిర్దేశక పాత్ర పోషిస్తున్న సంఘం. సంఘ ఆవిర్భావం ఉనికి కోసమో, పదవుల కోసమో కాదు. సమున్నత ఆశయం కోసం, సమైక్యత కోసం విశాల దృక్పథంతో ఏర్పడింది. ఐదు దశాబ్దాల క్రితం అప్పటికే ఉపాధ్యాయ ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘాలు ప్రైమరీ స్కూళ్లకో, హైస్కూళ్లకో, ఎయిడెడ్ స్కూళ్లకో, ప్రభుత్వ స్కూళ్లకో, పంచాయతీరాజ్ స్కూళ్లకో లేదా ఏదో ఒక క్యాడర్‌కో పరిమితమై ఉద్యమాలు చేసేవి. అంతేకాదు అది సర్కారు, సీడెడ్, తెలంగాణ ప్రాంతాల్లో ఏ ప్రాంతాల్లో పుట్టిన సంఘం ఆ ప్రాంతానికే పరిమితమై ఉద్యమాలు చేస్తున్న కాలం. అదే సందర్భంలో రాజకీయంగా కొన్ని సంఘాలు జై తెలంగాణకు, మరికొన్ని జై ఆంధ్రకు జై కొట్టిన సందర్భం. అలాంటి పరిస్థితుల్లో అన్ని కేడర్లకు, అన్ని మేనేజ్‌మెంట్లకు, అన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం చేస్తూ విశాలాంధ్రను సమైక్యంగా ఉంచుతూ సమసమాజ స్థాపన ఆశయంగా, విద్యారంగ వికాసం ఉపాధ్యాయ సంక్షేమం లక్ష్యాలుగా, అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ సూత్రాలుగా, దాని సాధనకు హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా అందరినీ ఐక్యంగా ఉంచే ఉద్యమం నిర్మించాలన్న సంకల్పంతో 1974 ఆగస్టు 10న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆవిర్భవించింది. నాటి నుండి ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత అమర జీవి చెన్నుపాటి లక్ష్మయ్య ఆశయ స్ఫూర్తి , యుటిఎఫ్ నాయకుల సంకల్ప బలంతో అన్ని క్యాడర్లు, అన్ని మేనేజ్‌మెంట్లు, అన్ని ప్రాంతాలకు విస్తరించి స్వతంత్రంగాను, ఉమ్మడిగాను అనేక పోరాటాలు నిర్వహించి అనేక ఫలితాలు సాధించింది. రీగ్రూపింగ్ స్కేల్స్, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్, మహిళా ఉపాధ్యాయులకు మెటర్నటీ, చైల్డ్ కేర్ లీవ్, బదిలీలు, పదోన్నతులలో కౌన్సిలింగ్ విధానం, అప్రెంటిస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు, అప్రెంటిస్ రద్దు, స్పెషల్ విద్యావలంటీర్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్, ఇంగ్లీష్ పోస్టుల సాధన, రూ.398తో పని చేసిన స్పెషల్ టీచర్ సర్వీస్‌కు నోషనల్ ఇంక్రిమెంట్లు వంటివి అందులో కొన్ని. ఇప్పుడు ప్రభుత్వ పాఠశాల విద్యా రంగంలో ఉన్న మెరుగైన పరిస్థితులు , ఉపాధ్యాయులు అనుభవిస్తున్న అనేక సౌకర్యాలు సాధించడంలో యుటిఎఫ్ ప్రధాన పాత్ర పోషించింది అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక శాఖలు, అత్యధిక సభ్యత్వం కలిగి ఇటీవల కాకినాడలో అత్యంత వైభవంగా స్వర్ణోత్సవాలు జరుపుకున్నది. శాసనమండలిరంగంలో కూడా తన సత్తా చాటింది.

కర్నూలు జిల్లాలో యుటిఎఫ్

యుటిఎఫ్ 1974లో ఏర్పడినప్పటి తొలి రాష్ట్ర కమిటీలో కర్నూలు జిల్లా నుండి కర్రెన్న ప్రాతినిధ్యం వహించారు. మొదట పత్తికొండ, కర్నూలు సమితిలలో ప్రారంభమైన సంఘం అదే సంవత్సరం డోన్ , కోడుమూరు సమితీలలో జెండా ఎగురవేసింది. తర్వాతి రెండేళ్లలో ఆత్మకూరు, నందికొట్కూరు సమితులతో పాటు కర్నూలు, నంద్యాల మున్సిపాలిటీలకు విస్తరించింది. ఎంఆర్.గోవిందప్ప, జిసి.లక్ష్మిరెడ్డి, జి.పుల్లయ్య, ఎం.చెన్నయ్య, ఎ.చెన్నకేశవరెడ్డి, ఎం.రంగస్వామి, ఎ.సుధాకర్, ఎంఏ.బేగ్ వంటి వారి నాయకత్వంలో యుటిఎఫ్ ఉద్యమం జిల్లాలో ప్రతిష్టాత్మక స్థాయిలో పనిచేసింది. 1999లో రజతోత్సవాల అనంతరం ఎంఏ. బేగ్, ఎన్.నరసింహుడు, కె.సురేష్ కుమార్, డి.రామశేషయ్య, జె.సుధాకర్, జె.ఎల్లప్ప, ఎస్ఎం.జయరాజు వంటి వారి నాయకత్వంలో అత్యంత వేగంగా, అత్యంత పటిష్టంగా జిల్లా అంతటా విస్తరించటమే గాక శాసనమండలి ఎన్నికల్లో పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల నుండి పోచంరెడ్డిసుబ్బారెడ్డి, డాక్టర్ ఎం.గేయానంద్, కత్తి.నరసింహారెడ్డి విజయంలో కీలక పాత్ర పోషించింది. రాష్ట్ర కేంద్రం నుండి దాచూరి రామిరెడ్డి, కొండవీటి జోజయ్య, నాగటి నారాయణ, ఐ.వెంకటేశ్వరరావు, చావారవి వంటి వారి గైడెన్స్‌లో 2002లో రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్, 2008లో రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశాలు, 2011లో 12వ రాష్ట్ర మహాసభలు విజయవంతంగా నిర్వహించారు. జిల్లాలో సభ్యత్వం, ప్రాతినిధ్యం, పోరాటాలకు సమీకరణ వంటి అంశాలలో అతిపెద్ద సంఘంగా అవతరించి, ఇటీవల గూడూరులో యుఆర్ఎ.రవికుమార్, బి.నవీన్‌పాటిల నాయకత్వంలో స్వర్ణోత్సవ సంబరాలు జరుపుకున్నది. ఇప్పుడు జిల్లా కేంద్రంలో జిల్లా కార్యాలయం కొరకు రెండంతస్తుల భవనాన్ని నిర్మించుకుని, ప్రారంభించుకుంటూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నది.

జిల్లా కార్యాలయం: జిల్లాలో ఉపాధ్యాయ ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ అనేక విషయాల్లో తన ఆధిపత్యాన్ని చాటుకుంటున్నప్పటికీ యుటిఎఫ్ మొదట జిల్లా కార్యాలయం లేని కాలంలో సందర్భాన్ని బట్టి నాయకుల ఇళ్ళల్లోనే సమావేశాలు నిర్వహించుకుని, ఉద్యమ కర్తవ్యాలు రూపొందించుకొని అమలు చేసేవారు. ఎ.చెన్నకేశవరెడ్డి, ఎం.రంగస్వామి ఆధ్వర్యంలో 1996-97లో లక్ష్మీనగర్‌లో ఒక సొంత భవనాన్ని కొన్నప్పటికీ దానికి ఉన్న భౌగోళిక అననుకూలతల వల్ల తర్వాతి కాలంలో అద్దె భవనాలనే ఉద్యమ కేంద్రాలుగా సంఘాన్ని నిర్మించి ఉద్యమాలు చేసింది. ఇన్నాళ్లకు సోమిశెట్టి నగర్ లోని హోసన్నా మందిర్ సమీపంలో ఆరున్నర సెంట్ల స్థలంలో మూడు ఫ్లోర్లతో సొంతభవనాన్ని నిర్మించుకున్నది. ఇది విస్తరించిన నగర పరిధిలో సి.క్యాంపు , నంద్యాల చెక్ పోస్ట్ కు సమీపంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మధ్యతరగతి వర్గ ప్రజలు ఎక్కువగా నివసిస్తున్న ప్రాంతంలో కార్యాలయం నిర్మించినందువల్ల ఇది భవిష్యత్తు ఉద్యమ కేంద్రంగా, యుటిఎఫ్ ఆశయ సాధనకు ఉపయోగపడేదిగా ఒక కార్యాలయము, సమావేశ మందిరంతో పాటు అతిధి గదులు, కమ్యూనిటీ హాలు , ఒక రీడింగు రూం అత్యంత సౌకర్యవంతంగా నిర్మించారు. భవిష్యత్తులో ఇది ఉపాధ్యాయ ఉద్యమానికే కాక ప్రజా ఉద్యమాలకు కూడా కేంద్రంగా విలసిల్లుతుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఈ బృహత్ కార్యక్రమంలో ఆర్థికంగా, హార్దికంగా మంచి మనసుతో భూరి విరాళాలతో సహకరించిన ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఉపాధ్యాయులందరికీ, వివిధ ప్రజా సంఘాలకు, ప్రత్యేకించి కీలక సమయంలో సహకారం అందించిన యుటిఎఫ్ రాష్ట్ర కమిటీకి ఈ సందర్భంగా జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

దశాబ్ధకాల కృషి : ఈ కేంద్రం ఇంత సౌకర్యంవంతంగా ప్రతిష్టాత్మ కంగా నిర్మించుకోవడానికి దశాబ్ద కాలం పట్టింది. దశాబ్ద కాలం పాటు వివిధ బాధ్యతల్లో పనిచేస్తూ దీన్ని పూర్తి చేయడంలో కీలక బాధ్యత పోషించిన వ్యక్తి ప్రస్తుతం రాష్ట్ర సహాధ్యక్షుడుగా ఉన్న కె.సురేష్ కుమార్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సి ఉంది. ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించక ముందు విద్యార్థి దశలో నుంచే ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, జెవివి వంటి ప్రజాతంత్ర సంఘాల్లో పనిచేసిన ఆయన జిల్లా యుటిఎఫ్ ఉద్యమంలో రజతోత్సవాల అనంతరం వివిధ మండలాల ప్రధాన కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శిగా పనిచేసి 2003 నుండి 2016 వరకు అత్యధిక కాలం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, 2016-17 లో జిల్లా అధ్యక్షునిగా, అనంతరం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి ప్రస్తుతం రాష్ట్ర సహాధ్యక్షులుగా జిల్లాకు మార్గ నిర్దేశం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సంఘ అధికార పత్రిక 'ఐక్య ఉపాధ్యాయ' కు సంపాదకవర్గ సభ్యుడిగా పనిచేసిన ఆయన ప్రస్తుతం ఆ పత్రిక ప్రధాన సంపాదకునిగా పనిచేస్తున్నారు. గత 12 ఏళ్లుగా అఖిలభారత ఉపాధ్యాయఉద్యమం స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ.) జాతీయ కౌన్సిల్ సభ్యులుగా కూడా వ్యవహరిస్తున్నారు. కర్నూలు జిల్లా ఐక్య ఉద్యమాలైన జెసిటిఎ, జాక్టో, ఫ్యాప్టో , జెఎసి వంటి ఐక్య ఉద్యమాలలో వివిధ స్థాయిల్లో పనిచేసిన ఆయన ప్రస్తుత భవన నిర్మాణానికి స్థల సేకరణలోనూ, విరాళాల సేకరణలోనూ, భవన నిర్మాణంలోనూ వివిధ కమిటీలను మార్గ నిర్దేశనం చేసి, నిర్మాణంపూర్తి చేయడంలో కీలక పాత్ర పోషించారు. 2008లో రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశాలు జరిగినప్పుడు, 2011 లో 12వ రాష్ట్ర మహాసభలు నిర్వహించినప్పుడు ఆయనే జిల్లా ప్రధాన కార్యదర్శి. నేడు జరుగుతున్న భవన ప్రారంభోత్సవ సభ , ప్రాంతీయ విద్యా చైతన్య సదస్సుకు అధ్యక్షత వహిస్తున్నారు.

సేకరణ, చంద్రమోహన్.

అర్బన్ కాలనీలో సౌకర్యాలు కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూర్ : పట్టణంలోని అర్బన్ కాలనీలో డ్రైనేజ్ సౌకర్యం కల్పించాలని, కొత్త వీధిలైట్లు వేయాలని, మంచినీటి సరఫరా చేసే పైపులైన్ల దగ్గర వాళ్లకు మరమ్మతులు చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎ. రణధీర్, శాఖ కార్యదర్శి షేక్ ఇస్మాయిల్ సంబంధిత అధికారులను కోరారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా వచ్చిన సమస్యల పరిష్కారం కోసం అర్బన్ కాలనీ శాఖ ఆధ్వర్యంలో ప్రజలతో శనివారం సంతకాలు సేకరించింది. వారు మాట్లాడుతూ పట్టణంలోని అర్బన్ కాలనీ 1985లో ఏర్పడిందని, ఈ మధ్య కాలంలోనే సిమెంట్ రోడ్లు వేశారని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లు ఎత్తు ఉన్నాయని, ఇళ్లు కిందికి ఉండడంతో చిన్నపాటి వర్షాలకే ఇళ్లల్లోకి నీళ్లు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు ఇంటి పన్ను వసూల్లోపై చూపే శ్రద్ధ ప్రజలు ఎదుర్కొంటున్న కనీస మౌలిక వసతుల పరిష్కారంపై చూపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి అర్బన్ కాలనీలో రేణుక ఇంటి నుంచి వడ్డే రమేష్ ఇంటి వరకు, హనుమక్క ఇంటి నుంచి మీరు వల్లి ఇంటి వరకు, మంగలి పద్మావతి ఇంటి నుంచి రైస్ మిల్ అలీషా కొరకు డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జబిఉల్లా, చిన్నవలీ, హబీబ్, బక్కవలి, మా బాషతోపాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

పట్టుబడ్డ మద్యం ధ్వంసం

ప్రజాశక్తి - ఆత్మకూరు : పట్టుబడ్డ అక్రమ మద్యాన్ని ధ్వంసం చేసినట్లు నంద్యాల అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.రాముడు పేర్కొన్నారు. ఆత్మకూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో 'మద్యపానం వ్యసన విముక్తి' కేంద్రాన్ని ఆయన శనివారం ప్రారంభించి మాట్లాడారు. మద్య పానం, నాటుసారా, మత్తు కలిగించే పదార్థాలను సేవించడంతో కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు వివరించారు. మద్యం, మత్తుకు బానిసలు కావడంతో సామాజికంగా, ఆర్థికంగా, ఆరోగ్యపరంగా కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. మత్తు ఆపేసిన తర్వాత కొందరి శరీరంలో కొన్ని లక్షణాలు వస్తాయని తెలిపారు. నిద్ర పట్టకపోవడం, మూర్ఛ రావడం, కాళ్లు చేతులు వణకడం, ఆత్రుతగా మాట్లాడడం, అటు ఇటు తిరగడం, అనాలోచితంగా మాట్లాడటం జరుగుతుందన్నారు. వీటికి ట్రీట్మెంట్ ఇచ్చుకోవాలంటే సైక్రియాట్రిక్ డాక్టర్‌ను కలిసి వైద్యం చేయించుకోవాలని నందికొట్కూరు సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కవిత చెప్పారు. కార్యక్రమంలో ఆత్మకూర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు ఎస్ కిషోర్ కుమార్, ఎస్.ఐలు జగదీష్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే.. వివిధ కేసుల్లో పట్టుపడిన 200 ఎల్‌టిఎస్ నాటుసారా, 99.05 ఎల్‌టిఎస్ ఐఎంఎస్ లిక్కర్‌ను, నాన్ డ్యూటి పైడ్ 362.34 లిక్కర్‌ను ఎల్‌టిఎస్ 4146 బాటిళ్లను ధ్వంసం చేశార. ఎవరైనా నాటసారా తయారు చేసినా, రవాణా చేసినా అమ్మినా టోల్ ఫ్రీ నెం. 14405, ఫోన్. 9440902585, 9177299067, 8328307774 సమాచారం ఇవ్వాలని ఎక్సైజ్ కిషోర్ కుమార్, ఎస్ఐ జగదీష్ సూచించారు.

వైభవంగా అక్కమహాదేవి జయంతి

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు : శ్రీశైల మల్లికార్జున స్వామికి పరమ భక్తులలో ఒకరైన శివశరణి అక్క మహాదేవి జయంతిని శనివారం సంప్రదాయబద్ధంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని అక్క మహాదేవికి పంచామృతాభిషేకం, జలాభిషేకం తర్వాత విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్తోత్ర పఠణంతో అక్క మహాదేవిని ఆలయ ప్రాంగణంలోని మల్లికాగుండం జలముతో అభిషేకించి షోడశో పచార పూజలు చేశారు. 12వ శతాబ్దంలో కన్నడ వచన సారాస్వతంలో ఆమె విశిష్ట వచన రచయిత్రిగా సాహితీ వేత్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఇఒ శ్రీనివాసరావు, అర్చక స్వాములు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. పరివార పూజలో భాగంగా శనివారం పల్లకి సేవ, ఊయల సేవలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

ఘనంగా ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ప్రజాశక్తి - పాణ్యం : పాణ్యం మండల కేంద్రంలో జ్వాల ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ల్లో ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రీ ప్రైమరీ తర్వాత విద్యార్థులు పాఠశాల విద్యకు సన్నద్ధులై ఉంటారని వారిని భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి తమ పాఠశాల ఉన్నత పాఠశాలగా మారుతుందన్నారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను, చూపర్లను ఆకట్టుకున్నాయి.

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ : ఇంటర్ ఫలితాలలో నందికొట్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని కళాశాల ప్రిన్సిపాల్ షేక్ షావలి తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపిసిలో షేక్ అన్ఫాల్ 439/470 మార్కులు, షేక్ కతీజ 417/470, బి. హారిక 330/470 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరంలో ఎంపిహెచ్‌డబ్ల్యులో పి మనీషా 954/1000, ఎంపీసీలో కె. చరణ్ 814/1000 మార్కులు, డి. రెహనా 790/1000 మార్కులు, ఎం ముబీనా 740/1000 మార్కులు సాధించారని తెలిపారు. మొదటి సంవత్సరంలో 201 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 168 విద్యార్థులు పాసయ్యారని, 84శాతం ఉత్తీర్ణత సాధించారని అన్నారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో 85 మంది పరీక్షలు రాయగా 73 మంది విద్యార్థులు పాసరయ్యారని 86శాతం ఉత్తీర్ణత సాధించారని ఆయన పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

కనుల పండువగా పౌర్ణమి పూజలు

ప్రజాశక్తి - ఆదోని : ఆదోనిలో ఉన్న శ్రీగంగాభవాని దేవాలయంలో పౌర్ణమి పూజా కార్యక్రమాలు కనుల పండువగా సాగాయి. శనివారం గంగాభవాని మాతకు అభిషేకాలు చేశారు. అనంతరం ఉత్సవ మూర్తికి పాలాభిషేకం, పుష్పాభిషేకం నిర్వహించారు. గంగపుత్ర సంఘం నాయకులు తెలుగు ఈరన్న, బ్యాంకు వీరేష్, ఆటో వెంకటేష్, రామ్ నెట్ కం వినయ్, రాయచూరు నగేష్, నారాయణ, దీపక్, ఈరన్న, కోడిగుడ్ల రాజశేఖర్, కృష్ణమూర్తి, బెస్త ఈరన్న, కోర్టు అంబన్న పాల్గొన్నారు.

బాధిత మహిళకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

బాధిత మహిళకు వైసిపి నాయకులు శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. పట్టణంలోని మిలటరీ కాలనీలో నివసిస్తున్న వెంకటరమణమ్మ గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. కుటుంబంలో భర్త పెద్ద పుల్లయ్యతో మాత్రమే ఉండే ఆమెకు పిల్లలు లేకపోవడం, బంధువులు లేనందున వైద్య ఖర్చులు భరించడం కష్టంగా మారింది. విషయం తెలుసుకున్న వైసిపి 29వ వార్డు ఇన్‌ఛార్జ్‌లు పామయ్య, నరసింహులు స్పందించారు. ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకటరమణమ్మను కలిసి వైద్యానికి సహాయంగా రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు.

ఆలయ నూతన రాజగోపురం, కలశ ప్రతిష్టాపన

ప్రజాశక్తి - కోసిగి

మండలంలోని కందుకూరు గ్రామంలో తుంగభద్ర నదీతీరంలో వెలసిన శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ నూతన రాజగోపురం, కలశ ప్రతిష్టాపనను శనివారం వైభవంగా చేపట్టారు. ముఖ్యఅతిథిగా వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి మండల నాయకులతో కలిసి హాజరయ్యారు. ముందుగా రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అభినవ మహాంత స్వామి హాల్వి, పంచాక్షరి శివచార్య స్వామి నీలగల్, రాచోటి వీర శివచార్యులు, సోమవార పేట, వీరసంగమేశ్వర స్వామి మంగళవారపేట, రాజశేఖర స్వామి సిరుగుప్ప వారి నేతృత్వంలో ప్రదీప్ రెడ్డి హోమగుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. రాజగోపురం మీద నూతనంగా ప్రతిష్టించిన కలశాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త శరణప్ప గౌడ్, వైసిపి మండల కన్వీనర్ బెట్టన్నగౌడ్ పాల్గొన్నారు.

14న అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఈనెల 14న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజ్యాంగ వజ్రోత్సవ వేడుకలను వేలాది మందితో నిర్వహిస్తున్నట్లు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటీ ఛైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు జి.ఆనంద్ చైతన్య మాదిగ తెలిపారు. శనివారం మండలంలోని సోగనూరు, కలుగొట్ల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కలుగొట్ల గ్రామంలో బేడ, బుడగ జంగాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ ఎస్.దేవ సహాయం, ఛైర్మన్ పరిగెల భాస్కర్ అధ్యక్షతన జరిగే ఉత్సవాలకు దళిత, గిరిజనులు వేలాది మంది హాజరవుతున్నట్లు తెలిపారు. ఈనెల 14న ఉదయం 9.30 గంటలకు పట్టణంలోని ఎంబి చర్చి నుంచి సభా స్థలం వరకు భారీ ర్యాలీ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ర్యాలీ దళిత గిరిజనుల ఐక్యతను ప్రదర్శించేలా ఉంటుందని, దళితుల సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టేలా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ర్యాలీలో 100 డప్పులతో దరువు, కర్ర సాము విన్యాసాలు, కోలాటాలు, ప్రజానాట్య మండలి వారితో నృత్య ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు. ఉత్సవ కమిటీ సభ్యులు సోగనూరు ఆనందరావు, సపోగు తిమ్మన్న, పాల్ రాజు, బుడగ జంగం కలుగొట్ల రామరాజు, మాల ముని పాల్గొన్నారు.

వైభవంగా శ్రీకరి వీరభద్రేశ్వర స్వామి రథోత్సవం

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని కలుదేవకుంట గ్రామంలో శ్రీకరి వీరభద్రేశ్వర స్వామి రథోత్సవం వైభవంగా సాగింది. శనివారం శ్రీకరి వీరభద్రేశ్వర స్వామి ఆరాధన సందర్భంగా ఆలయ ధర్మకర్త కె.రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీఉమా మహేశ్వర స్వామి వారికి ప్రత్యేక పంచామృతాభిషేకం వంటి విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం కొయ్య రథంలో ఉమామహేశ్వరుల మూర్తులకు మంగళ హారతులు ఇచ్చి, అనంతరం మేళతాళాలు, మంగళ వాయిధ్యాల నడుమ గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. అంతకుముందు ఆలయ ధర్మకర్త ఇంటి నుంచి కుంభం తీసుకురాగా పల్లకోత్సవం నిర్వహించారు. అనంతరం కొయ్య రథంలో దేవత మూర్తులను ఆశీనులు చేశారు. రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా సిఐ రామాంజులు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ ధర్మకర్త కె.రాఘవ రెడ్డి, కెడిసిసి మాజీ ఛైర్మన్ రఘునాథ్ రెడ్డి, వైస్ ఎంపిపి సింధూప్రియ, సర్పంచి రవీంద్రారెడ్డి, వైసిపి యువ నాయకులు విఖ్యాత్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, శివారెడ్డి, నరవ రమాకాంత రెడ్డి, ఆడిటర్ శంకర్, సుధాకర్ పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహం పెంపొందుతుంది : సిఐ

ప్రజాశక్తి - ఆదోని : క్రీడల వల్ల స్నేహ సంబంధాలు పెంపొందుతాయని టూ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆదోని మున్సిపల్ మైదానంలో జై భీమ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. సిఐ బ్యాటింగ్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్ జై భీమ్ సాయిరాం మాట్లాడారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ టోర్నమెంట్ నిర్వహించామని తెలిపారు. నైట్ ఆర్ట్స్ లెవెన్ జట్టు 72 పరుగులు చేసి ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించిందన్నారు. బెస్ట్ లెవెన్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి 71 పరుగులు చేసిందని చెప్పారు. రెండు జట్ల మధ్య పోటీ హోరాహోరీగా సాగింది. జై భీమ్ నాయకులు జి.ఆంజనేయులు, ఆర్గనైజర్లు ఎమ్ఎమ్‌డి.ఆసిన్ బాష, సహారా, బాలస్వామి, గిడ్డయ్య, వైపి.కృష్ణమోహన్, రంగస్వామి, టిఎస్.వీరేష్, హనుమంతు, ఈరన్న, నాగరాజు ఉన్నారు.

వైభవంగా శ్రీవీరభద్రస్వామి రథోత్సవం

ప్రజాశక్తి - ఆస్పరి : మండలంలోని తంగరడోన గ్రామంలో వెలసిన శ్రీవీరభద్రస్వామి, కాళిక దేవి రథోత్సవాన్ని జనసందోహం మధ్య వైభవంగా నిర్వహించారు. శనివారం ఉదయం వీరభద్రస్వామి, కాళిక దేవి కల్యాణం నిర్వహించారు. అర్చకులు రుద్రయ్య స్వామి, లోకేష్‌లు వీరభద్రస్వామి, కాళిక దేవిని ప్రత్యేక పూలతో అలంకరించి గంగపూజ, ఆకుపూజ, పుష్పాభిషేకం, కుంకుమార్చన, పంచామృతాభిషేకం, మహా మంగళ హారతి తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం 7గంటలకు స్వామి వారి రథోత్సవాన్ని జనసందోహం మధ్య వీరభద్రస్వామి దేవాలయం నుంచి ఈశ్వర స్వామి దేవాలయం వరకు లాగారు. అక్కడ ఈశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తిరిగి యథాస్థానానికి చేర్చారు. రథోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. రాత్రి పంచమాంకాలు డ్రామా నిర్వహించారు. సర్పంచి శంకరమ్మ, ఎంపిటిసి నరసప్ప, విశ్రాంత విఆర్ఓ సీతారామిరెడ్డి, ఆదోని నేషనల్ విద్యాసంస్థల అధినేత గోపాల్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ వెంకన్న, గ్రామపెద్దలు రంగన్న పాల్గొన్నారు.

రైతు సంఘం సీనియర్ నాయకులు మాణిక్యప్ప మృతి

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలోని జొహరాపురం గ్రామానికి చెందిన రైతుసంఘం సీనియర్ నాయకులు మాణిక్యప్ప (73) మృతి పార్టీకి తీరని లోటని రైతుసంఘం మండల కార్యదర్శి రంగస్వామి తెలిపారు. మాణిక్యప్ప అనారోగ్యం కారణంగా ఆదోని హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. ఆయన వృద్ధాప్యంలో కూడా రైతుసంఘం, వ్యకాస కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారని తెలిపారు. జొహరాపురం గ్రామం మాజీ వైస్ ప్రెసిడెంట్‌గా, జిల్లా నాయకునిగా పని చేశారని చెప్పారు. ఆయన మృతి పట్ల సిపిఎం మండల కార్యదర్శి బాలకృష్ణ, రైతుసంఘం మండల అధ్యక్షులు మధురెడ్డి, సిఐటియు మండల అధ్యక్షులు రామాంజనేయులు, రైతు సంఘం సీనియర్ నాయకులు చిన్న సుంకన్న, మల్లేష్ సానుభూతి తెలిపారు. ఆదివారం జొహరాపురం గ్రామంలో ఆయన అంత్యక్రియలు జరుగుతాయన్నారు.

కనుల పండువగా బోలగోట బసవేశ్వరస్వామి రథోత్సవం

ప్రజాశక్తి - హాలహర్వి : మండలంలోని విరూపాపురం గ్రామంలో బసవేశ్వరస్వామి రథోత్సవం శనివారం అశేష భక్తజన వాహిని మధ్య కనుల పండువగా సాగింది. ఆలయ అర్చకులు, ఆలయ ఛైర్మన్ గాదిలింగ గౌడ్ ఆధ్వర్యంలో ఉదయం నుంచే స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. బసవేశ్వర స్వామిని ప్రత్యేక పుష్పాలంకరణలో ముస్తాబు చేశారు. బసవేశ్వరునికి గంగి పూజ, ఆకుపూజ నిర్వహించారు. బసవేశ్వరస్వామిని టిడిపి, వైసిపి నాయకులు వేర్వేరుగా దర్శించుకున్నారు. సాయంత్రం 6 గంటల సమయంలో స్వామి వారి రథోత్సవాన్ని అశేష భక్తజన వాహిని మధ్య ఊరేగించారు. రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ఎస్ఐ చంద్ర పోలీసు బందోబస్తు నిర్వహించారు.

వైభవంగా పంపాపతి జాతర

ప్రజాశక్తి - నందవరం

నందవరంలో పంపాపతి జాతర మహోత్సవం శనివారం వైభవంగా సాగింది. అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పూలతో స్వామి వారిని అలంకరించారు. ఆడపడుచులు, భక్తులు స్వామి వారికి నైవేద్యాలు సమర్పించారు. సాయంత్రం 6 గంటలకు రథోత్సవం భక్తజన సందోహం మధ్య వైభవంగా సాగింది. రథోత్సవాన్ని తిలకించడానికి వివిధ గ్రామాల నుంచి వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. నందికోలు సేవ, భజన కార్యక్రమాలు నిర్వహించారు.

మోడల్ కళాశాల ఇంటర్ ఫలితాల్లో.. అక్కాచెల్లెళ్ల హవా

జి కావేరి ఎంపిసి సెకండియర్‌లో(927)

జి. నీలావతి ఎంపిసి ఫస్ట్ ఇయర్‌లో(429)

ప్రజాశక్తి - పగిడ్యాల

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో అక్కాచెల్లెళ్లు అత్యధిక మార్కులు సాధించి హవా సృష్టించారు. శనివారం వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మండలంలోని మోడల్ జూనియర్ కళాశాలలో మంచి ఫలితాలు సాధించిందని ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు. 6వ తరగతి నుంచి మోడల్ స్కూల్ కళాశాలలో చదువుతున్న అక్కాచెల్లెళ్లు అత్యధిక మార్కులు సాధించారని తెలిపారు. ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో అక్కాచెల్లెళ్లు జి. కావేరి 927 మార్కులు, జి. నీలావతి 429 మార్కులు సాధించారని తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం బైపిసిలో హేమలత 920 మార్కులు సాధించినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం బైపీసీలో సమ్రీన్ 421 మార్కులు సాధించిందని ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 77 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకగా 56 మంది విద్యార్థినీలు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 38 మంది విద్యార్థినీలు పరీక్షలకు హాజరుకాగా 35 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. మంచి మార్కులు సాధించి విద్యార్థినిలను, అందుకు కృషి చేసిన అధ్యాపకులను ఆయన అభినందించారు.

శ్రీనంది విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

పట్టణంలోని శ్రీనంది జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం సృష్టించారని కళాశాల ప్రిన్సిపాల్ బద్దుల శ్రీకాంత్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2024-25 ఇంటర్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారన్నారు. సీనియర్ విభాగంలో.. (ఎంపిసి-ఇంగ్లీష్) ఎస్.ఎం.డి. అఖిల్ 990/1000 జిల్లా ఫస్ట్ ర్యాంక్ మరియు స్టేట్ ర్యాంక్ సాధించినట్లు తెలిపార. బైపిసి(ఇంగ్లీష్ మీడియం)లో ఎ.దీక్షిత 989/1000 డిస్ట్రిక్ స్టేట్ ర్యాంక్, సిఇసి-ఐఎంలో ఎస్. దివ్యలక్ష్మి 922/1000 టౌన్ టాపర్‌గా నిలిచారని తెలిపారు. అలాగే జూనియర్ విభాగంలో బైపిసి ఇంగ్లీష్ మీడియంలో జి. రోహిణి 434/440- డిస్ట్రిక్ మరియు స్టేట్ ర్యాంక్, ఎంపిసి ఇంగ్లీష్ మీడియంలో ఆర్. అమృత 464/470 డిస్ట్రిక్, స్టేట్ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. సిఇసి తెలుగు మీడియంలో ఎం. నిఖిత 458/500 మార్కులు సాధించినట్లు తెలిపారు. అద్భుత విజయాలను సాధించిన శ్రీనంది జూనియర్ కాలేజ్ విద్యార్థిని, విద్యార్థులు, నందికొట్కూరు పట్టణం పేరును రాష్ట్రస్థాయిలో నిలపడం గర్వంగా ఉందన్నారు. కళాశాల చైర్మన్ సూదిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీ.జె. శ్రీనివాస రెడ్డి, కరెస్పాండెంట్ పుల్యాల రామచంద్రా రెడ్డి, ప్రిన్సిపాల్ బద్దుల శ్రీకాంత్ విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

టాపర్‌గా నిలిచిన ఎస్‌ఎండి అఖిల్‌ను అభినందిస్తున్న యాజమాన్యం

సత్తా చాటిన గురుకుల విద్యార్థినులు

కె ఆనంద జ్యోతి బైపిసి 983

కె. అనిత ఎంపీసీ 976

ప్రజాశక్తి - పగిడ్యాల

ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండలంలోని లక్ష్మాపురం అంచ సమీపాన ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థినీలు అత్యధిక మార్కుల సాధించి సత్తా చాటారు. 2024-25 ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరం ఫలితాలు శనివారం వెలుపడ్డాయి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఇంటర్మీడియట్ సెకండియర్ బైపిసి గ్రూప్‌లో కె. ఆనంద జ్యోతి అనే విద్యార్థిని 983 అత్యధిక మార్కులు సాధించింది. సెకండ్ ఇయర్ ఎంపీసీ గ్రూపులో కె. అనిత 976 అత్యధిక మార్కులు సాధించింది. నవ్యకళ సీనియర్ బైపీసీలో 982 మార్కులు, సీనియర్ ఎంపీసీలో ప్రత్యూష 957 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటరమణ మాట్లాడుతూ.. సీనియర్ ఎంపీసీలో 32 మంది పబ్లిక్ పరీక్షల్లో పాల్గొనగా 31 మంది విద్యార్థినీలు పాసయ్యారని ఒక్కరు ఫెయిలయ్యారని తెలిపారు. సీనియర్ బైపిసి గ్రూపులో 37 మంది విద్యార్థినిలు పరీక్షలకు హాజరుకాగా 37 మంది పాసైనట్లు ఆమె తెలిపారు. జూనియర్ బైపీసీలో 39 మంది విద్యార్థులు హాజరు కాగా 39 మంది పాసైనట్లు ఆమె తెలిపారు. అలాగే జూనియర్ విభాగం బైపీసీలో ఎం. పల్లవి 429, బి. అమృత 429 అత్యధిక మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఎంపీసీలో ఎస్. మేఘన 452, జి రజిత 452 మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు. 31 మంది విద్యార్థులకు గాను ఇద్దరు పూర్తిస్థాయిలో పరీక్షలకు హాజరు కాలేదని ఆమె తెలిపారు. 29 మందిలో 27 మంది విద్యార్థులు పాసయ్యారని, ఇద్దరు ఫెయిల్ అయ్యారని చెప్పారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను ఆమె అభినందించారు. గురుకుల కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడంలో కృషి చేసిన అధ్యాపకులను ఆమె అభినందించారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ కాలేజీల ప్రతిభ

ప్రజాశక్తి - మిడుతూరు

ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండలంలోని ప్రయివేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలు ఉత్తమ ప్రతిభను చాటాయి. శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కాలేజీ మొదటి సంవత్సరంలో 79 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని, 54 మంది పాసయ్యారని, సెకండ్ ఇయర్‌లో 40 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 34 మంది పాసయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే మోడల్ స్కూల్లో మొదటి సంవత్సరం ఇంటర్ విద్యార్థులు 96 మంది పరీక్షలు రాయగా 81 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని, సెకండ్ ఇయర్ పరీక్షలకు 56 మంది హాజరు కాగా 55 మంది పాసయ్యారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే కస్తూర్బా పాఠశాలలో 30 మంది విద్యార్థినిలు పరీక్షలు రాయగా 26 మంది పాసయ్యారని, సెకండ్ ఇయర్‌లో నలుగురు విద్యార్థులు పరీక్షలు రాశారని నలుగురు పాసయ్యారని కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

ఇంటర్‌లో సత్తా చాటిన.. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి - ప్యాపిలి

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 70 మంది విద్యార్థులకు గాను 55 మంది ఉత్తీర్ణత సాధించి 78.57శాతం ఫలితాలు సాధించారు. వీరిలో సీనియర్ ఎంపిసి విద్యార్థి సి. రవికిరణ్ 910 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచాడు. అదే ఎంపిసి ఎస్. మస్తాన్‌బీ 894 మార్కులు సాధించింది. బైపిసిలో వై. సుస్మిత 898 మార్కులు, ఎం. మధు 872, సీనియర్ సిఇసిలో ఎ. మానస 839, ఎస్. అయేషా సిద్ధిక్ 816 మార్కులు, సీనియర్ హెచ్ఇసిలో జి. భారతి 848 మార్కులు, మనీషారాణి 841 మార్కులు సాధించారు. అలాగే మొదటి సంవత్సరంలో 104 మంది విద్యార్థులకు గాను 32మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 30.76శాతం ఫలితాలు సాధించారు. వీరిలో జూనియర్ ఎంపిసి విద్యార్థిని గొడుగు రమ్య 460/470 మార్కులు సాధించి కాలేజీ టాపర్‌గా నిలిచింది. అదే ఎంపిసిలో ఎస్. సానియా 417/470 మార్కులు సాధించింది. బైపిసిలో టి. పూజిత 399/440, ఎస్. మైముంతాజ్ 341/440, సిఇసిలో మహమ్మద్ గౌస్ 377/500, లహరి 366/500, జూనియర్ హెచ్ఇసిలో శ్రీనివాసులు 394/500, గూనివంశీ 351/500 మార్కులు సాధించారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ సుబ్రమణ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఫెయిల్ అయినా విద్యార్థులకు మే నెల 12 నుండి సప్లమెంటరీ పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. విద్యార్థులు ఇప్పటి నుండే బాగా చదివి ఉత్తీర్ణత సాధించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

మెరిసిన కస్తూర్బా విద్యార్థులు..

ప్యాపిలి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం బాలికల జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపిసి విభాగంలో సుంకర అంజలి 440కు365, తలారి ధనుష ,440/361, రొక్క రూకల సౌమ్య 440/354మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపిసిలో చంద్రపల్లి రమణమ్మ 1000/ 938, జంగా వైష్ణవి 1000/918, మంగ దొడ్డి శిరీష 1000/912 మంచి మార్కులు సాధించారని కళాశాల విద్యార్థినిలకు ప్రిన్సిపల్ ప్రియాంక, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

'నేషనల్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆదోని : పట్టణంలోని నేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. శనివారం విద్యాసంస్థల అధినేత గోపాల్ రెడ్డి మాట్లాడారు. ఇంటర్ ఫలితాల్లో బైపిసి గ్రూపులో గురు కిరణ్ 434/440 సాధించి పట్టణంలో మొదటి స్థానం కైవసం చేసుకున్నారని తెలిపారు. అలాగే సీనియర్ ఇంటర్‌లో దివ్య 979, హసీనా 972 మార్కులు సాధించారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు, కళాశాల అధ్యాపకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ఫణి శేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

అక్షరశ్రీ కళాశాల విజయ దుందుభి

ప్రజాశక్తి - ఆదోని : పట్టణంలోని అక్షరశ్రీ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తాచాటారు. సీనియర్ బైపిసి విభాగంలో అనూష 990/1000 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ మేఘనాథ్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీధర్ రెడ్డి శనివారం తెలిపారు. సీనియర్ బైపిసిలో అమీనా కతీబ్ 984/1000, ఉమ్మి సల్మా 982/1000, ఎంపిసిలో కృష్ణశ్రీ 989/1000, జయశ్రీ 987/1000, కీర్తి 984/1000, జూనియర్ ఎంపిసిలో మనోజ్ 465/470, అభిషేక్, అక్షయ 464/470, జూనియర్ బైపిసిలో నదియా ఫాతిమా, నూర్ నిషా 432/440 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు.

'జీనియస్ గ్లోబల్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు : పట్టణంలో జీనియస్ గ్లోబల్ కళాశాలలో విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. సీనియర్ ఎంపిసిలో 974 మార్కులతో షేక్ సఫియా కళాశాల టాపర్‌గా నిలిచారు. బుట్టా శ్రావణి ఎంపిసిలో టౌన్ టాపర్‌గా నిలిచారు. జూనియర్ బైపిసిలో బండా హారిక 430 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ జి.గంగాధర్ రెడ్డి శనివారం అభినందించారు.

డాక్టర్ జ్యోతిర్మయి జూనియర్ కళాశాల ప్రతిభ

ప్రజాశక్తి - ఆదోని : ఇంటర్మీడియట్ ఫలితాల్లో పట్టణంలోని డాక్టర్ జ్యోతిర్మయి కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ మురళీ బాబు, ప్రెసిడెంట్ గోవిందరాజులు శనివారం తెలిపారు. సీనియర్ ఎంపిసిలో మనోహర్, కైసర్ జహాన్ 980/1000, ఎంఇసిలో ఉమాదేవి 971/1000, సిఇసిలో ఉజ్మత్ సేన్ 918/1000, జూనియర్ ఎంపిసిలో శ్రీకర్ 462/470, ఎంఇసిలో పూజిత 486/500, సిఇసిలో సనా సుల్తానా 475/500 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారన్నారు.

ఇంటర్ ఫలితాల్లో.. శ్రీఆదిత్య విజయభేరి

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూర్ పట్టణంలోని శ్రీ ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి విజయభేరిని మోగించారు. మొదటి సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ గ్రూపులో నుజహత్ ఫాతిమా, దీపిక, చరణ్ సాయి, తనుశ్రీలు అత్యధిక మార్కులు సాధించారు. అలాగే బైపిసిలో శిరీష 430 మార్కులు, సబిర 430 మార్కులు, హన్సి స్వాతిక 430 మార్కులు సాధించారు. సీఈసీ గ్రూపులో కె. విజయ్ దీపిక 433 మార్కులు, సానియా మీర్జా 430 మార్కులు సాధించారు. ఇంటర్ రెండో సంవత్సరం ఫలితాల్లో బైపీసీ గ్రూపులో బి. వైష్ణవి భాయ్ 980, ఎస్ షబానా 980, పి. సుమాయ 960, జయశ్రీ 970, ఎంపిపిలో ఎం. ఆత్మ 961, బి. సుమయ్ 958, కె. శారద 944 మార్కులు సాధించారు. మొత్తం ప్రథమ సంవత్సరంలో 21 మంది విద్యార్థులు 400 మాకు పైగా, ద్వితీయ సంవత్సరంలో 30 మంది విద్యార్థులు 900 మార్కులకు పైగా సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ విజయభాస్కర్ నాయుడు తెలిపారు. తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసురావడం అభినందనీయమన్నారు.

కెజిబివి కళాశాలలో 63 శాతం ఉత్తీర్ణత : ఎస్ఒ

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్లలోని కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 63 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్ఒ విద్యావతి శనివారం తెలిపారు. 20 మంది విద్యార్థినులు సెకండ్ ఇయర్ పరీక్షలు రాయగా 12 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వీరిలో ఎ.శ్రుతి 894, జె.వెన్నెల 880, కె.మౌనిక 810 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని చెప్పారు. ఫస్ట్ ఇయర్ పరీక్షలను 22 మంది విద్యార్థినిలు రాయగా 14 మంది ఉత్తీర్ణులు కాగా 60 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. గొల్ల హేమలత 427, కురువ మౌనిక 334, షేక్ సానియా 334 మార్కులు సాధించారని వివరించారు.

మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసిపి కుట్ర

- టిటిడి గోశాలలో గోవుల మరణాలంటూ వైసీపీ దుష్ప్రచారం
- పవిత్ర సంస్థపై అసత్యాలను ప్రచారం చేయడం సిగ్గుచేటు
- ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ధ్వజం

ప్రజాశక్తి - ఆత్మకూరు

మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసిపి కుట్రపన్నుతుందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గోవుల మరణాలపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ.. శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలలో గోవుల మరణాలంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. దురుద్దేశపూరిత ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా, వాస్తవాలను టిటిడి స్పష్టం చేసిందని, తప్పుదోవ పట్టించేందుకు, రెచ్చగొట్టేందుకు వైసీపీ పురిగొల్పుతున్న తప్పుడు కథనాలను భక్తులు నమ్మొద్దని కోరారు. రాజకీయ లబ్ధికోసం పవిత్ర సంస్థలపై అసత్యాలను ప్రచారం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ నాయకుడు, టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి గోవుల మరణాలపై తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారని మండిపడ్డారు. అదో నల్లరాయి.. దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ గతంలో వెంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన భూమన కరుణాకర్ రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారన్నారు. ఎక్కడో మరణించిన ఆవులను టిటిడి గోశాలలో మరణించాయని ప్రచారం చేస్తూ.. రాష్ట్రంలోని ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించి, అలజడులు సృష్టించేందుకు టిటిడిపై రోజుకో తప్పుడు ప్రచారం జరుగతుందని ప్రజలు నమ్మొద్దని ఎమ్మెల్యే కోరారు.

దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

మాట్లాడుతున్న పాస్టేట్ చైర్మన్ బి. భరత్ దివాకర్ బాబు

ప్రజాశక్తి - కొత్తపల్లి

దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని కొత్తపల్లి సిఎస్ఐ సంఘం పాస్టేట్ చైర్మన్ రెవ.బి. భరత్ దివాకర్ బాబు, టిడిపి క్లస్టర్ కో-ఆర్డినేటర్ లింగస్వామి గౌడ్, మండల కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్ అన్నారు. మండలంలోని శివపురం గ్రామంలో ఈస్టర్ పండగ సందర్భంగా దళిత కాలనీ పెద్దలు, యువకుల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువత పాత్ర చాలా కీలకమన్నారు. సమాజంలో ఉన్న ప్రతి యువత చెడు మార్గాలను వీడాలని సూచించారు. యువతను చెడు మార్గాల నుంచి సన్మార్గంలో నడిపేది క్రీడలకే సాధ్యం అన్నారు. చెడు వ్యసనాలతో నిండు జీవితాలను అర్ధాంతరంగా ముగించుకోవడం బాధాకరమన్నారు. క్రీడా కారులు క్రీడా స్పూర్తితో పాల్గొనాలి తెలిపారు. యువకులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడలు కొత్త వ్యక్తులతో పరిచయాలు పెంచి స్నేహపూర్వక భావంగా మెలిగేలా చేయడం జరుగుతుందన్నారు. రాబోవు రోజుల్లో ధాతల సహకారంతో మరిన్ని క్రీడా పోటీలు ఏర్పాటు చేసేందుకు యువత ముందుకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామస్తులు నాగార్జున, దళిత కాలనీ పెద్దలు యేసన్న, వెంకటేషులు, విజయ్ కుమార్, యువకులు ప్రవీణ్, రాజేష్, సురేష్, ఓబులేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

'ఉపాధి' కూలీలకు ఎర్రజెండా తోడు

- 15న కలెక్టరేట్ ఎదుట ధర్నా
- ఏపి వ్యకాస రాష్ట్ర నాయకురాలు శివ నాగరాణి

పగిడ్యాలలో..

బండి ఆత్మకూర్‌లో..

నందికొట్కూరు టౌన్‌లో..

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

ఉపాధి కూలీలకు ఎర్రజెండా తోడుగా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకురాలు శివ నాగరాణి, జిల్లా అధ్యక్షులు ఎం. నాగేశ్వర రావు, జిల్లా కార్యదర్శి రామ్ తెలిపారు. జూపాడుబంగ్లా మండలంలోని 80బన్నూరు, బంగ్లా, తంగడంచ, మండ్లెం, భాస్కరపురం గ్రామాల్లో శనివారం జీపుజాతాను నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు, పేదలకు నిరంతరం ఎర్రజెండా తోడుగా ఉంటుందని, ఎర్రజెండా ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. చట్టాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి ఎర్రజెండా నాయకత్వాన ఉపాధి కూలీలను పెద్ద ఎత్తున సమీకరించి ఈ నెల 15న మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి జాబు కార్డు ఉన్నవారికి 200 రోజుల పని దినాలు, రోజు వేతనం రూ 600, పని దగ్గర వసతులు కల్పించాలి, ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబానికి రూ. 25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. హక్కులు సాధించుకోవడానికి ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యకాస నాయకులు మహేష్ గౌడ్, దేవరాజు, ఓబులేసు పాల్గొన్నారు.నందికొట్కూరు మండలం కొణిదెల, నాగటూరు, మల్యాల, బిజినవేముల, అల్లూరు, వడ్డేమాను, బ్రాహ్మణకొట్కూరు, దామగట్ల గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జీపు జాత నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి పని చేసిన కూలీలకు 10 వారాలుగా బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వం పేదల కడుపులు మాడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నరసింహ నాయక్, ఫకీర్ సాహెబ్, కర్ణ, ఓబులేసు, వెంకటేశ్వర్లు, కృష్ణ, రంగస్వామి పాల్గొన్నారు.

పగిడ్యాల : ఉపాధి కూలీలకు పెండింగ్‌లో ఉన్న 10 వారాల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ.. 15న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శివ నాగమణి, జిల్లా సహాయ కార్యదర్శులు నరసింహ నాయక్, పక్కిర్ సాహెబ్‌లు ఉపాధి కూలీలను కోరారు. వ్యకాస ఆధ్వర్యంలో ప్రాతకొట, లక్ష్మాపురం, పగిడ్యాల, ముచ్చుమర్రి, నెహ్రూ నగర్ గ్రామాల మీదగా శనివారం జీపుజాత నిర్వహించారు. రెక్కాడితే డొక్కాడని ఉపాధి కూలీలకు చేసిన పనికి బిల్లులు ఇవ్వకపోవడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కర్ణ, ఓబులేసు, రంగస్వామి, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

బండి ఆత్మకూర్ : ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనం వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు డేవిడ్, సిపిఎం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. బండి ఆత్మకూరు ఉపాధి హామీ కూలీలతో వారు సమావేశమై మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు, అదనంగా ఇచ్చే అలవెన్స్ కూలీలకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మేటీలకు సైకిల్, టేపు, మెడికల్ కిట్, పని చేసే ప్రాంతంలో మంచినీరు, మజ్జిగ, టెంటు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు మేటీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పాణ్యం : ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ఉత్తమ ప్రతిభను చాటారు. పాణ్యంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 94 మంది విద్యార్థులకు గాను 72 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులలో 84 మందికి గాను 77 మంది ఉత్తీర్ణత సాధించారని, ఒకేషనల్ విభాగంలో మొదటి సంవత్సరం 45 మందికి గాను 25 మంది ద్వితీయ సంవత్సరం 29 మందికి గాను 29 మంది ఉత్తీర్ణులై కళాశాలకు మంచి పేరు తీసుకుని వచ్చినట్లు ప్రిన్సిపాల్ రామన్ తెలిపారు. కళాశాల టాపర్‌గా హేమశ్రీ 945 మార్కులు, అలాగే జూనియర్ బైపీసీలో సమీరా 404 మార్కులు సాధించినట్లు చెప్పారు. మండలంలోని బీసీ గురుకుల కళాశాలలో సీనియర్‌లో 112 మంది గాను 112 మంది అలాగే జూనియర్ విద్యార్థులలో 101 మందికి గాను 98 మంది ఉత్తీర్ణత సాధించారని, అందులో గౌరీదేవి 974 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచారని చెప్పారు. అలాగే జూనియర్ ఇంటర్ ఫలితాలలో శివశక్తి రేణుక 457 మార్కులు, బైపిసి విభాగంలో ఇర్ఫాన, చరిత 433 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్‌లో జూనియర్ ఇంటర్‌లో 46 మందికి 45 మంది, సీనియర్ ఇంటర్‌లో 42 మందికి 42 మంది, సరిత అనే విద్యార్థిని 942 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచారని చెప్పారు. అలాగే జూనియర్ ఇంటర్లో భాగ్యశ్రీ అనే విద్యార్థిని ఎంపీసీ విభాగంలో 452 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ దినేష్ కుమార్ 'ప్రజాశక్తి'తో తెలిపారు. కస్తూర్బా కళాశాలలో మొదటి సంవత్సరం 76శాతం ద్వితీయ సంవత్సరం 100శాతం ఫలితాలు సాధించి 942 మార్కులతో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించినట్లు కళాశాల ఇన్‌ఛార్జీ కళ్యాణి తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో ఇంత మంచి ఫలితాలు రావడం పట్ల అధ్యాపకులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

ఇంటర్ ఫలితాల్లో..

సర్పంచి మనవరాలు హర్షిత ప్రతిభ

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని ఏ కోడూరు గ్రామానికి చెందిన సర్పంచి మన్నే జ్ఞానాభరణం మనవరాలు హర్షిత ఇంటర్ బైపిసి విభాగంలో 983 మార్కులు సాధించి అత్యంత ప్రతిభ కనబరిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నంద్యాలలోని నారాయణ జూనియర్ కళాశాలలో విద్య నభ్యసించిన హర్షిత చిన్ననాటి నుండి చదువులో చురుకుగా రాణించేదని, ఇంటర్లో అత్యంత విజయం సాధించి నీట్ పరీక్షలో ర్యాంకర్ సాధించి డాక్టర్ కావాలనే ఆశయంతో ఉన్నానని విద్యార్థిని హర్షిత తెలిపారు. తల్లిదండ్రులు పెద్దలు ఆమెకు అన్ని విధాలుగా సహకరించి నేటి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ఆమెను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.

పైప్‌లైన్ పనులు ఆపకపోతే ఆందోళన ఉధృతం : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ : పైప్ లైన్ పనులను ఆపకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. నాగేశ్వరావు హెచ్చరించారు. పట్టణంలోని పగిడ్యాల రోడ్డు బ్రహ్మంగారి మఠం దగ్గర ముచ్చుమరి నుండి ఓర్వకల్లు మండల కేంద్రంలో స్టీల్ ప్లాంట్ అవసరం కోసం తీసుకెళ్తున్న పైప్‌లైన్‌ను సిపిఎం, సిపిఐ, టిడిపి వివిధ రంగాల అసోసియేషన్ నాయకులు శనివారం అడ్డుకున్నారు. అనంతరం ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ.. ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు మండలంలో జరుగుతున్న స్టీల్ ప్లాంట్ అవసరాల కోసం నందికొట్కూరు మున్సిపాల్టీలో 8 అడుగులు లోతు, 8 అడుగులు వెడల్పుతో పైపులైన్‌కు తవ్వినట్లు తెలిపారు. పట్టణంలో పాత బస్టాండ్‌తో పాటు 2 కిలోమీటర్ల పొడవులో ఉన్న షాపులు, ఇళ్ల నిర్మాణానికి ఉపయోగించిన పైపులైన్లు పగిలిపోతాయని, ఇళ్లు, షాపులు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయం మార్గాల ద్వారా పైపులైన్ తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే జోక్యం చేసుకొని పనులు నిలుపుదల చేయించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా నాయకులు రఘురామమూర్తి, మున్సిపల్ కౌన్సిలర్లు చాంద్ బాషా, రౌఫ్, లాలు, నాయబ్, సప్లయర్ సత్యం, డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ రమేష్, కిరాణం అసోసియేషన్ నాయకులు మన్సూర్ బాష, విజయ్ కుమార్, మెడికల్ షాప్ రంగయ్య, సిపిఎం నాయకులు గోపాలకృష్ణ, ఉస్మాన్ బాష, అబ్దుల్ రషీద్, సిపిఐ నాయకురాలు రజిత, వ్యాపారస్తుడు తిక్కయ్య, టౌన్ నాయకులు లడ్డు, సలాం పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో థెరిసా కళాశాలకు 4వ ర్యాంక్

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని థెరిసా జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు సాధించారు. అలాగే తాలూకాలో మొదటి స్థానంలో నిలిచి విజయడంకా మోగించారు. శనివారం ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రకటించిన మొదటి, రెండో సంవత్సరం ఫలితాల్లో కళాశాల విద్యార్థులు విజయందుంధుబి మోగించారు. కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల డైరెక్టర్ సాయి ప్రణీత్ మాట్లాడారు. రెండో సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ భాగంలో పి. అసిఫ్ హుస్సేన్ 984/1000 మార్కులతో తాలుక మొదటి స్థానంలో నిలిచారని, సి. కార్తీక్ రెడ్డి 981, పి.ఎస్ స్పందన 978 మార్కులు సాధించారని తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎ. వెంకట గౌరి 462/470 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకు సాధించిందని, వెంకట మణిదీప్ 452, పి. చరణ్ 452, ఎస్ మహమ్మద్ సమీర్ 448 మార్కులు సాధించినట్లు చెప్పారు. బైపిసి విభాగంలో పి. రామ్ చరణ్ సాయి 431/440, బి. సుప్రజ 430, జి. హరినాథ్ రెడ్డి 420 మార్కులు సాధించారని, అంతేగాక సిఇసి విభాగంలో ఎస్. రఫ్‌సాన 475/500, బి. సుశీలమ్మ 442, ఎస్. ఆయేషా మేహక్ 424 మార్కులు, ఒకేషనల్ విభాగంలో బి. అనూష 449/500మార్కులు సాధించారని తెలిపారు. ఫలితాల్లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థినీ విద్యార్థులను శాలువాలతో కళాశాల యాజమాన్యం, అధ్యాపకబృందం అభినందించింది.

ఇంటర్ ఫలితాలలో

'ఎస్‌డిఆర్ ఆకాంక్ష' మార్కుల సునామి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఇంటర్ ఫలితాలలో ఎస్‌డిఆర్ ఆకాంక్ష జూనియర్ కాలేజీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. జూనియర్ ఎంపీసీలో జి.కావలి జీవన 464, ఎం.కిషోర్ రెడ్డి 460, బైపీసీలో జి.హేమ సుజనా 432, ఎం.మని దీపిక 432, సి.రిషిత 431 మార్కులు సాధించారు. సీనియర్ ఎంపీసీలో ఎస్ఎండి సాజిద్ 985, కే.దుర్గ చరిత 984, బైపీసీలో జి జాజి ఓలివా రత్న 981 , డి.వి సాయి కార్తీక్ రెడ్డి 979 మార్కులతో ప్రభంజనం సృష్టించారు. జూనియర్ ఎంపీసీలో 450 మార్కులకు పైగా 36 మంది, 400 పైగా 62 మంది విద్యార్థులు, బైపీసీలో 420 మార్కులకు పైగా 22 మంది, 400 పైగా 34 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. సీనియర్ ఎంపీసీలో 950 మార్కులకు పైగా 45 మంది, 900 మార్కులకు పైగా 73 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యర్థినీ, విద్యార్థులను, ఇందుకు కృషి చేసిన అధ్యాపకులను చైర్మన్ యస్. కొండా రెడ్డి అభినందించారు. ఇలాంటి అద్భుతమైన ఫలితాలను ప్రతి సంవత్సరం సాధించాలని మనస్పూర్తిగా అభినందిస్తునట్లు తెలియజేశారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ తమకు ఈ ఫలితాలు రావడానికి కారణం అధ్యాపకులు, అధ్యాపకేతర బృందమన్నారు.

'న్యూక్లియస్' విద్యార్థుల విజయదుందుభి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఇంటర్ ఫలితాలలో నంద్యాల పద్మావతీ నగర్ న్యూక్లియస్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపల్ మురళీధర్ రెడ్డి అన్నారు. సీనియర్ ఎంపీసీలో అనిషా తబుసమ్ 987, నీలిమ 984, 983, బైపీసీలో మౌనిక 983, భవ్య శ్రీ 982, ప్రణయ్ కుమార్ 977, సిఈసిలో సాదియా సుల్తానా 967, కరిష్మా 955, జూనియర్ బైపీసీలో 440 మార్కులకు రంసియా 433, వినీల 432, ఆయేషా 430, సీఈసీలో గాయత్రి 459, ఎంఇసిలో సుప్రియ 486, పూజారి ఉత్తేజ్ 483, రోషిని479, మార్కులు సాధించారని తెలిపారు. ఇటీవల ప్రకటించిన జెఈఈ, ఐపిఈ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. కళాశాల డైరెక్టర్ ఎన్‌వి.వాసు దేవరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా న్యూక్లియస్ విద్యార్థుల ద్వారా మంచి ఫలితాలు సాధిస్తామని, తల్లిదండ్రుల ఆశయాలు అందుకోవడానికి ప్రయత్నం చేస్తామన్నారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు పాల్గొన్నారు.

జాతీయ పోటీల్లో 'శ్రీ చైతన్య' ప్రతిభ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఇటీవల జాతీయస్థాయిలో నాసా స్పేస్ సెటిల్‌మింట్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు చక్కటి ప్రతిభ చూపి బహుమతి సాధించినట్లు పాఠశాల ఎజిఎం సురేష్, ప్రిన్సిపల్ చౌదరి తెలిపారు. శ్రీ చైతన్య విద్యార్థులు తయారు చేసిన "లూనార్ మోడల్" జాతీయ స్థాయిలో ద్వితీయి బహుమతిని కైవసం చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపల్ జివిఆర్ చౌదరి

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ చౌదరి

మాట్లాడుతూ పోటీ ఏదైనా విజయం తమదేనని మరొకసారి నిరూపించా రని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల సృజనాత్మకతను, ప్రతిభను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులకు అభినందనలు తెలుపుతునన్నారు.

తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు : ఎంఇఒ

ప్రజాశక్తి - గోస్పాడు

ఇంటర్ ఫలితాలలో ఫెయిల్ అయిన విద్యార్థులు తొందరపాటులో తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని ఎంఇఒ అబ్దుల్ కరీం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పరీక్షల్లో ఫెయిల్ అయినంత మాత్రాన జీవితమే పోయిందన్న భావన విద్యార్థుల్లో ఉండకూడదని, మళ్లీ సప్లిమెంటరీ పరీక్షల్లో రాసి ఉత్తీర్ణత సాధించే అవకాశం కూడా ఉందన్నారు. ఈ చిన్నపాటి విషయానికే అధైర్య పడకుండా, ధైర్యంగా ముందుకు నడవా లన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులను వారి తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు సూటిపోటి మాటలతో మాట్లాడకుండా కాస్త ధైర్యాన్నిచ్చి ముందుకు నడిచే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు.

ఇంటర్‌లో 'రావుస్' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఇంటర్ ఫలితాల్లో రావుస్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. రావూస్ విద్యార్థులు ఎంపిసి, బైపిసి గ్రూపుల్లో రాష్ట్ర స్థాయి ఫలితాలు సాధించి నంద్యాల జిల్లాకే వన్నె తెచ్చారని కళాశాల చైర్మెన్ ఏఎంవి.అప్పారావు, డైరెక్టర్ ఎ.మోనీంద్రలు తెలిపారు. సీనియర్ బైపిసిలో ఆకుల మంజులత 991, ఎంపిసిలో నాకని రవితేజ 988, జూనియర్ బైపిసిలో 440 మార్కులకు గాను జెవి.మనోహర్ 436, ఎంపిసిలో 470 మార్కులకు .సుల్తానా 464, వి.సాయి అపు 464 మార్కులతో టాపర్‌గా నిలిచారన్నారు. సీనియర్ బైపిసిలో 991 మార్కులతో పాటు 980పైగా నంద్యాలలో అత్యధికంగా ముగ్గురు సాధించారని, ఆకుల మంజులత 991, మిద్దె వైష్ణవి 983, దండే కేదారేశ్వరి 983 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఎంపిసిలో 989 మార్కులతో పాటు 980పైన నంద్యాలలో అత్యధికంగా 11 మంది సాధించారని, అందులో చాకలి రవి తేజ 989, బోబేట్ రాఘశేషు కుమార్ 987, శిరసాని శ్రావ్య 985, మారసు ఎల్లా గురు ప్రసాద్ 984, చిన్న కొట్టాల చాకలి మనోజు 984 మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ బైపిసిలో 440 మార్కులకు 436తో పాటు 430 పైగా నంద్యాలలో అత్యధికంగా 7 మంది సాధించారు. అందులో జెవి మనోహర్ 436 మార్కులు సాధించగా, ఎస్ఎం హుస్సేన్ 435 మార్కులు, వెంకట సువేదిత 434 మార్కులు, నాయనమర్యా బినోయ్ 433, మార్కులు సాధించారు.

విజయకేతనం చూపుతున్న కళాశాల చైర్మెన్ ఏఎంవి.అప్పారావు, డైరెక్టర్ ఎ.మోనీంద్ర, విద్యార్థినీ విద్యార్థులు

వీరితోపాటు మరో ముగ్గురు 433,431,431 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఎంపిసిలో 470 మార్కులకు 164 మార్కులతో పాటు 100 పైన నంద్యాలలో అత్యధికంగా 16 మంది సాధించినట్లు పేర్కొన్నారు. సిఈసిలో కే.ఇందర్ 480 మార్కులు, జూనియర్ ఎంఈసిలో జై.తులసీనాథ్ 478 మార్కులతో టాపర్‌గా నిలిచాడు. సీనియర్ సిఈసిలో షేక అయేషా 965 మార్యులతో టాపర్‌గా నిలిచారన్నారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులను, ఆధ్యాపక బృందాన్ని తల్లిదండ్రులను అభినందించారు.

నేడు విద్యా చైతన్య సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కోవెలకుంట్ల : కర్నూలు నగరంలో ఆదివారం జరిగే విద్యా చైతన్య సదస్సును జయప్రదం చేయాలని యుటిఎఫ్ నాయకులు నబి రసూల్, వెంకటయ్య, అయేషా బేగంలు కోరారు. శనివారం వారు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులందరూ ఈ సదస్సులో పాల్గొని జప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు

భీమలింగేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో చలివేంద్రం

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్ : వేసవిలో దాహార్తి తీర్చేందుకు బాటసారులకు నంద్యాల పట్టణం మూలమఠంలో వెలసిన భీమలింగేశ్వర స్వామి దేవస్థానం అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ పురందర్ కుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జార్జిరెడ్డి వర్ధంతి సభలను జయప్రదం చేయండి : పిడిఎస్‌యు

ప్రజాశక్తి - నంద్యాల : పిడిఎస్‌యు ఉద్యమ నిర్మాత జార్జి రెడ్డి 53వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 14 నుండి 20 వరకు జరుగు సభలను, సదస్సులను జయప్రదం చేయాలని సంగం జిల్లా ఉపాధ్యక్షులు షైక్.షాహీద్ కోరారు. శనివారం నంద్యాల పట్టణంలోని పిడిఎస్‌యు కార్యాలయంలో జార్జిరెడ్డి వర్ధంతి సభల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు అర్షద్, ఇర్ఫాన్, రాహుల్, నాసిర్,రవి, కిరణ్ పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - సిరివెళ్ల

మండల కేంద్రంలోని శ్రీవాణి స్కూల్ సమీపంలో గల నాగేష్ కాంప్లెక్స్‌లో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు కార్పొరేటర్, ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర ఉపాధ్యక్షులు కండే శ్యామ్ సుందరల్ లాల్, ఆయుష్ యోగ సేవా సమితి డైరెక్టర్ కండే ఆనంద్ గురూజీ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ సిరివెళ్ల మండలంతో పాటు ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ప్రజలందరూ కంటి వ్యాధులకు సంబంధించిన వైద్య సేవలను పొందవచ్చని చెప్పారు. కంటి వ్యాధి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సౌమ్య రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం అందించడం గ్రామీణ ప్రజలకు ఒక వరం లాంటిదని, ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న కండే శ్యామ్ సుందర్ లాల్, కండే ఆనంద్ గురూజీ

మే 12 నుండి 17 వరకు సప్లమెంటరీ పరీక్షలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : జిల్లాలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫెయిల్ అయిన విద్యార్థులకు మే 12 నుండి 17వ తేదీ వరకు సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు డివిఈఓ సునీత శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సప్లమెంటరీ ఫీజు కట్టేందుకు ఈనెల 15 నుండి 22వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు. ఒక సంవత్సరం ఫెయిల్ అయిన విద్యార్థులకు రూ.600, ప్రథమ ద్వితీయ సంవత్సరం రెండు సంవత్సరాలు ఫెయిలైన విద్యార్థులు ఉంటే రూ.1200 పరీక్ష ఫీజుగా చెల్లించాలని పేర్కొన్నారు. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు ఈనెల 13 నుండి 20 వరకు ఫీజు కట్టేందుకు గడువు ఇచ్చినట్లు తెలిపారు. రీ కౌంటింగ్‌కు ఒక్కొక్క పేపర్‌కు రూ.265 , వెరిఫికేషన్‌కు రూ.1,300 కట్టాలని తెలిపారు.

చౌడేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవి దేవస్థానంలో పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం అమ్మవారి మూల మూర్తికి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ జి.కామేశ్వరమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాగశాలలో చండీహోమం నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ మూర్తికి విశేష అలంకరణ చేసి పల్లకీ సేవ, సహస్ర దీపాలంకరణ సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఇంటర్ ఫలితాల్లో 'వెలాసిటీ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఇంటర్ ఫలితాలలో వెలాసిటీ విద్యార్థులు మార్కులకు సునామిని

విద్యార్థులను అభినందిస్తున్న వెలాసిటి చైర్మన్ శ్రీనివాసరావు తదితరులు

సృష్టించారని కళాశాల ప్రిన్సిపాల్ మాధవరీత అన్నారు. జూనియర్ ఎంపీసీలో 470 మార్కులకు గాను యశస్వి 464, తనీష్ 461, జాస్మిన్ 460, బైపీసీలో 440 మార్కులకు ఫాతిమా 431, రేష్మ 429, రెహనా భాను 428, సీఈసిలో 500 మార్కులకు సమీర్ 448, జసిన షేక్ 439, సీనియర్ ఎంపీసీలో షేక్ అప్షన్ 979, ముస్తఫా అలీఖాన్ 976, షేక్ శామీన్ 958 మార్కులు సాధించారని తెలిపారు. కళాశాల చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. మార్గదర్శకం చేసిన అధ్యాపక, సిబ్బందికి, నిరంతర సహకారాన్ని అందించిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ప్రతి విభాగంలో తమ విద్యార్థులు అత్యుత్తమ స్థాయి ప్రతిభ కనబరిచారని, ఈ ఫలితాలు భవిష్యత్తులో విద్యార్థులకు గొప్ప ప్రేరణగా నిలవాలని, ఈ విజయానికి కారకులైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో 'కెవి సుబ్బారెడ్డి' విజయభేరి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఇంటర్ ఫలితాలలో ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన కెవి సుబ్బారెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ మల్లేశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇంటర్ సీనియర్ ఎంపీసీలో జ్యోతి 985, బైపీసీలో రాజేశ్వరి 973 మార్కులు సాధించి తాలూకాలో మొదటి స్థానంలో నిలిచారన్నారు. సీనియర్ సిఈసిలో ధరణి 936 మార్కులు సాధించి సత్తా చాటారన్నారు. జూనియర్ ఎంపీసీలో అజీజ్ 458, బైపీసీలో జగదీశ్వరి 393, సీఈసీలో మహబూబ్ బి 414 మార్కులతో ఇతర విద్యార్థులు కూడా మంచి మార్కులు సాధించారన్నారు. తాలూకాలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులను, ఇందుకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న నేషనల్ విద్యాసంస్థల అధినేత ఇంతియాజ్ అహ్మద్

ఇంటర్ ఫలితాల్లో 'నేషనల్' విజయదుందుభి

ప్రజాశక్తి - నంద్యాల

ఇంటర్మీడియట్ ఫలితాల్లో నేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుతమ ప్రతిభ కనపరచి విజయదుందుభి మోగించినట్లు నేషనల్ విద్యాసంస్థల అధినేత యస్.ఇంతియాజ్ అహ్మద్ తెలిపారు. శనివారం నాడు కళాశాలలో నిర్వహించిన విజేతల అభినందన సభలో ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు ముల్లా అఖిల్ 976, ఎం.సానియా 951, యస్. తబస్సుమ్ 938, సుహానా 923, టి.జగదీశ్ 922, హరిణి 921, నస్రీన్ 914, నసీమా 909, శివకుమార్ 904, జూనియర్ ఇంటర్ ఎంపిసిలో షేక్ అర్షియా 431, ఉమర్ 420, బైపిసిలో మునీరా 399, సిఇసి 469, ఒకేషనల్ కంప్యూటర్స్‌లో ఆయేశా 487, మీనాక్షి 474, సిద్ధిక్ 465, జస్వంత్ 458, తహస్సేన్ 455, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్‌లో షాజియా 457, రైసా జువరియా 440, అసిఫ్ 437, లహరూన్ బీ 426, అస్మా 424 మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేసినట్లు తెలిపారు. ఇంకా ప్రతి సబ్జెక్టులో 100 శాతం మార్కులు చాలా మందికి వచ్చినట్లు చెప్పారు. రాబోయే కాలంలో ఇంతకంటే ఉత్తమ ఫలితాలు సాధిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ పీర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో 'అనంత' విద్యార్థుల ప్రభంజనం



విజయకేతనం చూపుతున్న దృశ్యం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో అనంత జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. అనంత విద్యాసంస్థల అధినేత అనంత రామ సుబ్బారెడ్డి, చైర్మన్ అనంత విజయలక్ష్మి మాట్లాడుతూ ఇంటర్ సీనియర్ ఎంపీసీలో శివానిక రెడ్డి 959, సిఇసిలో శిరీష 929, పూర్ణ చంద్రిక 890, గాయత్రి 884, మల్లీశ్వరి 881, కళావతి 784, మౌనిక 694, సుజాత 692 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఎంపీసీలో 470 మార్కులకు గాను వాసవి 365, రుక్సానా 364, స్వాతి 347, బైపిసీలో నవీన 350, సీఈసీలో 500 మార్కులకు గాను పూజిత 402 మార్కులు, శ్రీ నాగవల్లి 400, వెంకటసుబ్బయ్య 320 మార్కులను సాధించారన్నారు. కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను, అందుకు కృషి చేసిన అధ్యాపక బృందాన్ని వారు అభినందించి సత్కరించారు.

ఆలయానికి విరాళం

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం మండలం కొండమాయపల్లి పంచాయతీ వెలగలపల్లె గ్రామ పొలిమేరలో వెలిసిన వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయానికి దాతలు రూ.1.50 లక్షలు నగదు విరాళంగా శనివారం అందజేశారు. దేవస్థానం కమిటీ చైర్మన్ సింగతల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పాత వెంకటేశ్వర స్వామికి వెండి తొడుగు గాను రుద్రవరం గ్రామవాసులు గంగిశెట్టి తిమ్మయ్య, రమాదేవి దంపతులు 1 లక్ష 50 వేల రూపాయలు విరాళంగా అందజేశారన్నారు. ఆలయం అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు.



విరాళం అందజేస్తున్న దాతలు

ఇంటర్ ఫలితాల్లో 'కంకర గుర్రెడ్డి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని కంకర గుర్రెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ కంకర రామచంద్రారెడ్డి శనివారం తెలిపారు. జూనియర్ ఎంపిసిలో ఆర్.జమీల 460/470, బైపిసిలో ఎస్. సుభానా 401/440, సిఈసీలో ఎస్.సమీరా 430/500 మార్కులు సాధించినట్లు తెలిపారు. సీనియర్స్‌లో ఎంపీసీలో బివి.నిహారిక 969, బైపిసిలో పి.ఆయేషా 958, సిఈసీలో పి.లతీఫా తబసూమ్ 938 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనపరిచినట్లు చెప్పారు. ఇంతటి విజయానికి కృషి చేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి కళాశాల ప్రిన్సిపాల్ టీవీ సదాశివమూర్తి అభినందనలు తెలిపారు.

అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు

అటకెక్కిన ఆహార సలహా కమిటీలు..!

- రేషన్ షాపులపై కొరవపడిన పర్యవేక్షణ
- సరుకుల పంపిణీలో మోసాలు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - బనగానపల్లె రూరల్

గత రెండు సంవత్సరాలు ఆహార సలహా కమిటీలు అట్టకెక్కాయి. కమిటీల నియామకాన్ని రెండు సంవత్సరాలుగా పట్టించుకోడం లేదు. గతంలో రేషన్ షాపులలో అక్రమాలు జరగకుండా చూడడంతో పాటు నిరుపేదలకు రేషన్ సక్రమంగా అందేలా ఆహార సలహా కమిటీలు పర్యవేక్షించేవి. ఈ కమిటీలు నేడు ఎక్కడా కానరావడం లేదు. కమిటీల ఉనికి లేకపోవడంతో పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో తూకాలలో యథేచ్ఛగా మోసాలు జరుగుతున్నాయి. లబ్ధిదారులకు నిత్యవసర సరుకులు సక్రమంగా అందడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల స్థాయిలో ఆహార సలహా కమిటీ సభ్యులు సమావేశమై మండల పరిధిలో ఉన్న రేషన్ షాపుల నిర్వహణపై సమీక్ష చేసేవారు. ప్రస్తుతం అటువంటి పరిస్థితి లేకుండా పోయింది. బనగానపల్లె నియోజకవర్గం పరిధిలో ఐదు మండలాలు ఉన్నాయి. ఈ మండలాలలో మొత్తం రేషన్ కార్డులు 68,698 ఉన్నాయి. నియోజకవర్గంలో 209 చౌక దుకాణాలు ఉన్నాయి. బనగానపల్లె మండలంలో 58 చౌక దుకాణాలు, 30,685 రేషన్ కార్డులు, అవుకు మండలంలో 41 చౌక దుకాణాలు, 15,800 రేషన్ కార్డులు, కొలిమిగుండ్ల మండలంలో 44 చౌక దుకాణాలు, 16,067 రేషన్ కార్డులు, సంజామల మండలంలో 32 చౌక దుకాణాలు, 12,287 రేషన్ కార్డులు, కోవెలకుంట్ల మండలంలో 34 చౌక దుకాణాలు, 13,859 రేషన్ కార్డులు ఉన్నాయి. ఆహార సలహా కమిటీ సంఘాలకు చైర్మెన్‌గా మండల స్థాయిలో తహశీల్దార్, జిల్లాస్థాయిలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వ్యవహరించేవారు. సభ్యులుగా ఎంపీడీవో, జడ్పిటిసి సభ్యులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులను నామినేట్ చేసేవారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సభ్యులు సమావేశమై ప్రజలకు సక్రమంగా రేషన్ అందించడానికి తీసుకోవలసిన చర్యలపై సమీక్షించేవారు. అయితే నేటి పరిస్థితి చూస్తే అందుకు భిన్నంగా ఉంది.

ఇష్టారాజ్యాం : ఆహార సలహా కమిటీలు లేకపోవడంతో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నాణ్యతను పట్టించుకునే నాధుడే కరువయ్యారు. రేషన్ షాపులలో తూకాలలో తేడాలు ఉంటున్నాయని పలువురు కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చౌక దుకాణంలో రేషన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

కొరవడిన పర్యవేక్షణ

ఆహార సలహా కమిటీలు లేకపోవడంతో రేషన్ సరుకుల పంపిణీపై పర్యవేక్షణ కొరవడింది. గతంలో ఆహార సలహా కమిటీలను ఏర్పాటు చేసి సమావేశాలు నిర్వహించేవారు. రేషన్ సరుకుల పంపిణీపై పర్యవేక్షణ ఉండేది. రేషన్ షాప్‌లో వచ్చే లోటుపాట్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పరిష్కారం చేసేవారు. ప్రస్తుతం కమిటీల ఉనికి లేకపోవడంతో నిత్యవసర సరుకులు పంపిణీ అస్తవ్యస్తంగా మారింది.

- అల్లావుద్దీన్, న్యాయవాది.

త్వరలోనే కమిటీలను నియమిస్తాం

చౌకల ధరల దుకాణాల పరిధిలో ఆహార సలహా కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. ఈ మేరకు ప్రతి చౌక ధరల దుకాణంలో తూకాలు, సరుకుల పంపిణీని పర్యవేక్షించేందుకు త్వరలోనే కమిటీలను ఏర్పాటు చేస్తాం.

- నారాయణరెడ్డి, తహశీల్దార్, బనగానపల్లె.

ఇంటర్ ఫలితాల్లో 'ప్రజ్ఞ' విజయభేరి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో ప్రజ్ఞ విద్యార్థులు మంచి మార్కులు సాధించి విజయభేరి మోగించారు. జూనియర్ ఎంపిసిలో ఆళ్లగడ్డ తాలూకా స్థాయిలో శ్వేత 464 మార్కులతో ప్రథమ స్థానం, రాజశేఖరరెడ్డి 463, జివి.సులోచన 463 మార్కులతో ద్వితీయ స్థానంలో, జస్విత 462 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. జూనియర్ బైపిసిలో 440 మార్కులకు గాను శంషాద్ భాను 424 మార్కులతో ప్రథమ స్థానం, జి.హేమగంగ 421 ద్వితీయ స్థానంలో, కే..రీహనా మున్ని 416 తృతీయ స్థానంలో నిలిచారు. సీఈసీలో 500 మార్కులకు గాను డి.పావన తేజ 432 ప్రథమ స్థానం, ఆర్ .పావని 424 ద్వితీయ స్థానం, ఎస్. ఓబులేసు 411తతీయ స్థానంలో నిలిచారు. సీనియర్ ఎంపీసీలో మౌలిక 984, సి.వైష్ణవి 984 ప్రథమ స్థానం, సత్య సాహితి 965 ద్వితీయ స్థానం, భవిత 962 మార్కులతో తతీయ స్థానంలో నిలిచారు. బైపిసిలో సాదియా 971 ప్రథమ స్థానం, సమీరా 945, భూమిక 945 ద్వితీయ స్థానం, నాగ ధనుష్ 938 తృతీయ స్థానంలో నిలిచారు. సీఈసీలో మధుమణి 920మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. శనివారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను ప్రజ్ఞా విద్యాసంస్థల అధినేతలు ప్రజ్ఞా నరసింహారెడ్డి, హేమలత రెడ్డిలు అభినందించారు.

విద్యార్థినికి స్వీటు తినిపిస్తున్న దృశ్యం

తాలుకా, మండల టాపర్‌గా 'ఎంఎ' కళాశాల

ప్రజాశక్తి - చాగలమర్రి

రాష్ట్ర వ్యాప్తంగా శనివారం ప్రకటించిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం పరిక్షా ఫలితాలలో చాగలమర్రి మండలంలో 90 శాతం ఉత్తీర్ణత సాధించిన ఎంఎ జూనియర్ కళాశాల విద్యార్థులు బైపిసిలో విద్యార్థిని 974, ఎంపిసిలో 964 మార్కులు సాధించి ఆళ్ళగడ్డ తాలూకా, మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రైవేటు కళాశాల విద్యార్థులతో పోటీ పడిన స్థానిక కెజిబివికి చెందిన కె.చిన్నదస్తగిరమ్మ, రసూల్బిలు ద్వితీయ సంవత్సరం బైపిసిలో 951, 947 మార్కులు సాధించి గతేడాది కంటే అత్యుత్తమమైన ఫలితాలు సాధించి మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. వాసవి కళాశాలకు చెందిన విద్యార్థి జి.తేజేశ్వర్, వైష్ణవిలు ఎంపిసిలో 950, 943 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచారు. మహర్షి కళాశాలకు చెందిన విద్యార్థిని మేష కీర్తన బైపిసిలో 924 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం కెజిబివి 47 శాతం, వాసవి కళాశాల 42 శాతం, ఎంఎ జూనియర్ కళాశాల 43 శాతం, మహర్షి జూనియర్ కళాశాల 55 శాతం, ముత్యాలపాడు గ్రామంలోని బర్డ్స్ ఒకేషనల్ కళాశాల 80 శాతం ఉత్తీర్ణత సాధించి పలితాలలో సత్తాను చాటుకున్నాయి. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విధ్యార్థులకు ఆయా కళాశాలల కరస్పాండెంట్లు షదాన, మహబూబ్ బాషా, డైరెక్టర్ పాల్ రాజారావు, ప్రిన్సిపాల్స్ ఓబులేసు, జమాల్ వలి, భాస్కర్ రెడ్డి, ఏఓ సునితా, సింధూర, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

సి.ఇస్త్రీయా (974)

ఎస్‌జె అఫ్రోజ్ (964)

ఘనంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడి ప్రమాణ స్వీకారోత్సవం

- హాజరైన మంత్రి ఎన్ఎండి ఫరూక్

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్తాను సన్మానిస్తున్న మంత్రి

నంద్యాలలోని వాసవి కన్యక పరమేశ్వరి దేవస్థాన ప్రాంగణంలో ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా బింగుమల్ల శ్యామ్ సుందర్ గుప్త ప్రమాణ స్వీకారం శనివారం ఘనంగా జరిగింది. బింగుమళ్ళ శ్యాంసుందర్ గుప్తతో ఉమ్మడి జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు వీరబొమ్మ నాగ సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ హాజరై మాట్లాడారు. నూతన అధ్యక్షుడు శ్యామ్ సుందర్ గుప్తాకు అన్ని సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు కండె శ్యాంసుందర్ లాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పువ్వాడి భాస్కర్, జిల్లా వైశ్య యువజన సంఘం అధ్యక్షుడు బొగ్గరపు ధనుంజయ, మాజీ అధ్యక్షులు భవనాశి మహేష్ మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ శేఖర్, బాలాజీ కాంప్లెక్స్ సొసైటీ అధ్యక్షుడు బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి రామ శేషు, కోశాధికారి మధు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చలం బాబు, ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షుడు మధు బాబు, నెరవాటి సత్యనారాయణ, ప్రపంచ ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షుడు శీనయ్య, కండె ఆనంద్, బనగానపల్లె, ఆత్మకూరు, నందికొట్కూరు, సిరివెళ్ళ, వెలుగోడు, బేతంచర్ల, కొలనుభారతి, ఆర్యవైశ్య సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఉపాధ్యాయ భవన్ ప్రారంభ శుభాకాంక్షలు...

కర్నూలు జిల్లాలో యూటీఎఫ్ ఉపాధ్యాయ భవన్ తలమానికం ప్రారంభోత్సవానికి కషి చేసిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు డోన్ ఫ్యాపిలీ మండలాల నుంచి దాదాపుగా ఎనిమిది లక్షల పైచిలుకు సేకరించబడింది. ఉపాధ్యాయ భవన్ నుంచి ప్రభుత్వం ద్వారా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించుకొనవచ్చును కావున ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము...

- యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి.

ఉమ్మడి కర్నూలు జిల్లా ఉద్యమ కేంద్రంగా ఉన్నటువంటి యూటీఎఫ్ ఉపాధ్యాయ భవన్ ప్రారంభోత్సవం 12వ తేదీన జరుగుతుంది ఉమ్మడి జిల్లాకు సంబంధించి భవన నిర్మాణానికి మూడు ప్రాంతాలలో విరాళాలు వసూలు చేసి భవన నిర్మాణానికి తోడ్పాటున అందించాము దానికి సంబంధించి విద్యా సదస్సు కూడా రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు ప్రసాదు విచ్చేయుచున్నారు కావున ప్రతి ఒక్క ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి తరలివచ్చి జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము...

- బి.మాణిక్యం శెట్టి, యుటిఎఫ్ మాజీ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు.

కర్నూల్లో 13న జరగబోయే యుటిఎఫ్ భవనప్రారంభోత్సవం , విద్యా సదస్సు జరుగుతుంది. తూర్పు ప్రాంతం ఉద్యమానికి గుండెకాయ లాంటిది. కావున ఈ కార్యక్రమంలో ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము..

- సుబ్బరాయుడు, యుటిఎఫ్ నంద్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు.

ఉచిత మూర్ఛ వ్యాధి వైద్య శిబిరం

పజాశక్తి - నంద్యాల

ఉచిత మందులు అందజేస్తున్న వైద్యులు డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ మధుసూదనరావు

జాతీయ మూర్ఛ వ్యాధి దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ సహకారంతో స్థానిక డేనియల్ పురం గేట్ దగ్గర ఉన్న సాయి బాలాజీ నర్సింగ్ హోమ్, హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి సంయుక్త నిర్వహణలో ఉచిత మూర్ఛ వ్యాధి చికిత్స శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ నంద్యాలలో పలువురు వైద్యులు వివిధ సందర్భాలు పురస్కరించుకుని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. వికలాంగులకు, వృద్ధాశ్రమాలో ఉన్న వృద్ధులకు, దేశ రక్షణలో సైన్యం, వాయుసేన, నేవీలలో పని చేస్తున్న సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు నంద్యాల ఐఎంఏ తరపున పట్టణ వైద్యులు ఉచిత ఓపిడి సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. యశోద ఆసుపత్రి నరాల వ్యాధి నిపుణులు డాక్టర్ వెంకటస్వామి మాట్లాడుతూ మూర్ఛ లక్షణాలు కనిపించినప్పుడు సరైన పరీక్షలు చేయించుకుని వ్యాధి స్థాయిని నిర్ధారించి సరైన మందులు క్రమం తప్పకుండా వేసుకోవడం ద్వారా మూర్ఛ వ్యాధి నుండి వచ్చే సమస్యలను నివారించ వచ్చున్నారు.డాక్టర్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ తమ ఆసుపత్రి తరపున వైద్య శిబిరాలు భవిష్యత్తులో కూడా నిర్వహించి పేదలకు సేవలు అందిస్తామన్నారు. అనంతరం 150 మంది రోగులను పరీక్షించి అవసరమైన వారికి మెదడు గ్రాఫ్ పరీక్షను(ఈ ఈ జి) ఉచితంగా నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ పనీల్, సాయి బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ హరినాథ రెడ్డి, బాలజీ నర్సింగ్ హోమ్ సిబ్బంది మధు, ఖాదర్, యశోద ఆసుపత్రి బాబయ్య పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో 'నలంద' విజయభేరి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నలంద విద్యార్థులను అభినందిస్తున్న మంత్రి

నంద్యాల పట్టణంలోని ఎన్జీవోఎస్ కాలనీలో గల విజయవాడ నలంద జూనియర్ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థాయి మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయం (రాజ్ టాకీస్)లో మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్‌ను నలంద కళాశాల యాజమాన్యం, మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్స్ రామసుబ్బయ్య, మహేశ్వర్ రెడ్డి, రామ మోహన్ రెడ్డి, భీమ లింగేశ్వర్ రెడ్డిలు మాట్లాడుతూ సీనియర్ ఎంపిసిలో ఏ.ఎయి వర్షిని 989, జూనియర్ ఎంపీసీలో కె.నాగ సునీత 465/470 మార్కులతో జిల్లాల ప్రథమ స్థానం సాధించారని, సీనియర్ బైపిసిలో సానియా బేగం 974, జూనియర్ బైపిసి షారున్ 427/440, సీనియర్ సిఈసిలో సానియా 919, జూనియర్స్‌లో కె.పునీత్ 465/500 మార్కులు సాధించి నలంద కళాశాల కీర్తి పతాకాన్ని ఎగురవేశారన్నారు. ఇందుకు కృషి చేసిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల హవా

- ప్రథమ సంవత్సరం 60 శాతం, ద్వితీయ సంవత్సరం 79 శాతం ఉత్తీర్ణత

అత్యధిక మార్కులు సాధించిన రుద్రవరం ఆదర్శ విద్యార్థులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల హవా కొనసాగింది. బాలికలే పై చేయి సాధించారు. ఫలితాల్లో జిల్లాలోని గోస్పాడు 89 శాతం, పాములపాడు 81, పాణ్యం 77 శాతం ఉత్తీర్ణత సాధించి మొదటి స్థానంలో నిలిచాయి. నందికొట్కూరు, ఆత్మకూరు జూనియర్ కళాశాలలు 24 శాతం, సంజామల 13 శాతం ఉత్తీర్ణత సాధించి చివరి స్థానంలో నిలిచాయి. ద్వితీయ సంవత్సరంలో 21 కళాశాలకు గాను గోస్పాడు 100 శాతం, పాములపాడు 94, పాణ్యం 93 శాతం ఉత్తీర్ణత సాధించి టాప్‌లో నిలవగా, డోన్ 49, ఆళ్లగడ్డ 47, సంజామల 33 శాతం సాధించి చివరి స్థానంలో నిలిచాయి. ఈ ఏడాది జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా కృష్ణాజిల్లా 93 శాతం ఉత్తీర్ణత సాధించి మొదటి స్థానంలో నిలవగా, 18వ స్థానంలో నంద్యాల జిల్లా నిలిచింది. **సిరివెళ్ల :** ఇంటర్ పరీక్ష ఫలితాలలో జిటిఆర్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ దివిశెట్టి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం ఎంపిసికు చెందిన జె.వెంకట వీరేంద్ర 921, ఎం.శ్రీనివాసులు 865, బైపిసికు చెందిన సి.లింగవిశ్వనాథ్ 774, సిఇసికు చెందిన ఎం.శిరీష 715, హెచ్ఇసి నుండి కె.ఇంద్రాణి 740, ఎంఎల్‌టి నుంచి కె.కల్యాణి 870 మార్కులను సాధించారు. మొదటి సంవత్సరం ఎంపిసి నుండి వెంకట గణేష్ 349/470, బైపిసి నుండి లతీఫ్ 293/440, సిఇసి నుండి సుబ్బారెడ్డి 266/500, హెచ్ఇసి నుండి దస్తగిరి 278/500, ఎంఎల్‌టి నుండి నాగ మధువాణి 428/500, స్వర్ణ కుమారి 427/500 మార్కులను సాధించారు. వీరితో పాటు మిగతా విద్యార్థులు కూడా మంచి మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది అభినందించారు. **అవుకు :** అవుకు పట్టణంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో విజయదుందుభి మ్రోగించారు.

అవుకు : ఆదర్శ పాఠశాల విద్యార్థులు

ఎంపీసీలో 470 మార్కులకు గాను భార్గవి 453, వై.శ్యామల 443, చర్విత 439 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ హేమీమా తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 1000 మార్కులకు గా ను పుష్ప చరిత 970, శ్రీవాణి 938, భార్గవి చరిత 935, బైపీసీలో వైష్ణవి 960, దీన కుమారి 857 మార్కులు సాధించారని చెప్పారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు. **బనగానపల్లె :** పట్టణంలోని రవ్వలకొండ మీద ఉన్న మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ రామలక్ష్మి శనివారం తెలిపారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 61 మందికి గాను 45 మంది ఉత్తీర్ణత సాధించారని, అందులో రాఘవి 453 మార్కులు సాధించినట్లు చెప్పారు. రెండవ సంవత్సరం విద్యార్థులు 16 మందికి గాను 14 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. మాధవ 957 మార్కులు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర బృందం పాల్గొన్నారు. **గోస్పాడు :** ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో గోస్పాడు మోడల్ స్కూల్‌కి చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి మండల టాపర్‌గా నిలిచారని ప్రిన్సిపాల్ ఖాజా హుస్సేన్ తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జూనియర్స్‌లో 107 మందికి గాను 97 మంది విద్యార్థులు, సీనియర్స్‌లో 82కు గాను 78 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. జూనియర్ ఎంపీసీలో 444 మార్కులతో గంప నాగ ఇందు, సీనియర్ ఎంపీసీలో 978 మార్కులతో బుంగల రాజా హుసేనిలు మండల టాపర్లుగా నిలిచారని తెలిపారు. కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ మానస మాట్లాడుతూ జూనియర్స్‌లో 33 మందికి గాను 33, సీనియర్స్‌లో 12కు గాను 12 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించడం ఆనందంగా ఉందన్నారు. గోస్పాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ జూనియర్స్‌లో 108కి గాను 96 మంది, సీనియర్స్‌లో 89కి గాను 87 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. **రుద్రవరం :** ఇంటర్ ఫలితాల్లో రుద్రవరం ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ జూనియర్ ఎంపిసిలో కావ్య 456 మార్కులు, సీనియర్ సిఇసిలో సంధ్యారాణి 945, బైపిసిలో శరణ్య 931, లక్ష్మి ప్రసన్న 934, జయలీల 924, ఎంపిసిలో పావని 922 మార్కులు సాధించారని చెప్పారు. విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

గోస్పాడు : అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు

శిరివెళ్ల : అత్యధిక మార్కులు సాధించిన జిటిఆర్ఎం కళాశాల విద్యార్థులు

సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి

- ఐద్వా డిమాండ్

ప్రజాశక్తి - కర్నూలు హస్పిటల్

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని ఐద్వా నాయకులు కోరారు. శనివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సభ్యత్వం 32వ వార్డు ముజఫర్ నగర్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐద్వా నగర నాయకులు జి ధనలక్ష్మి, కె దానమ్మ, జె లక్ష్మి బాయ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గత ఎన్నికలలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని వాగ్దానం చేసి మహిళల ఓట్లతో ఎన్నికలలో గెలిచి ఇచ్చి వాగ్దానాలను మరిచారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో కరెంటు చార్జీలను విపరీతంగా పెంచడం, నిత్యవసర వస్తువు ధరలు పెరగడం, గ్యాస్ సిలిండర్ ధర ఏకంగా 50 రూపాయలు పెంచడం వల్ల పేదలు మధ్యతరగతి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మహిళా సంఘంలో సభ్యులుగా చేరడం వలన మహిళా సమస్యలను తీసుకొని పనిచేయడానికి మంచి అవకాశం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో కెవియన్ కన్యక, కె.నాగేశ్వరమ్మ, భాను, సంధ్య, ఈశ్వరమ్మ, సువార్త, శారదమ్మ, సాలమ్మ, లక్ష్మిదేవి, మద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిటినాయుడు

భూమన తప్పుడు ఆరోపణలు మానుకో

టిడిపి నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి లడ్డు ప్రసాదంలో కల్తీకి పాల్పడిన మీరు ఒకటో రెండో గోవుల మృతికి టిడిపి కారణమంటూ వైసిపి నాయకులు భూమన కరుణాకర్ రెడ్డి చేసిన తప్పుడు ఆరోపణలను మానుకోవాలని టిడిపి జిల్లా అధ్యక్షులు పి.తిక్కరెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, నాగేశ్వరరావు యాదవ్ అన్నారు. శనివారం కర్నూలు టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి రాసిన స్క్రిప్టును చదివి టిడిపి వారిపై నిందలు వేస్తున్నారని ఆరోపించారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో జగన్ ఇంటికి పరిమితమై మతిచెలించి పిచ్చిమాటలు మాట్లాడు తున్నారన్నారు. పోలీస్ వారిని గుడ్డలూడదీస్తానంటూ సహనం కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. వైసిపి హయాంలో వారి పార్టీ వారు తప్పులు చేస్తే పదవులిచ్చి ప్రోత్సాహించారని, చంద్రబాబు నాయుడు తప్పు చేసిన పార్టీ వారిని సస్పెండ్ చేయడమేకాక అరెస్టుచేయించారని అన్నారు. అది వైసిపికి, టిడిపికి ఉన్న వ్యత్యాసాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు.

పొగాకు క్వింటా రూ.15వేలకు కొనాలి

ప్రజాశక్తి-పత్తికొండ

పొగాకు పంటను క్వింటా రూ.15000 కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గౌరవ అధ్యక్షులు పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు. శనివారం పత్తికొండ పట్టణంలోని రైతు సంఘం మండల కార్యదర్శి సిద్ధి లింగప్ప ఆధ్వర్యంలో నాలుగు స్తంభాల కూడలి దగ్గర పొగాకు రైతులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య పాల్గొని మాట్లాడారు. పత్తికొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని పత్తికొండ, తుగ్గలి, మద్దికేర, దేవనకొండ మండలాల్లోని జిపిఐ కంపెనీ వారు పొగాకు పంటను సాగుచేసిన రైతుల దగ్గర నుండి తక్షణమే పొగాకు పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి జిపిఐ కంపెనీ వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను కలుపుకొని కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజా సాహెబ్, కౌల్ రైతు సంఘం గౌరవాధ్యక్షులు ఎం కారాన్న, కౌలుదారు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అడ్మిషన్లు చేసే విద్యాసంస్థలపై చర్యలు

డిఇఒకు ఎస్ఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లాలో ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్లా, రంగప్ప డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్‌కు వినతిపత్రం అందజేశారు. అబ్దుల్లా, రంగప్ప మాట్లాడుతూ ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవడంలో విద్యా శాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఒకవైపు ప్రతి విద్యా సంవత్సరానికి ఏదో ఒక కారణంతో 5 నుండి 10వేలు వరకు ఫీజులు పెంచుతూ పోతున్న యాజమాన్యం మరోవైపు విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించే ఉపాధ్యాయులను క్వాలిఫైడ్ గా రిక్రూట్ చేయడం లేదు. విద్యార్థులు మానసికంగా ఉండడానికి వారితో ఆటలాటించడం లేదు. కొన్ని పాఠశాలలకైతే ఆడుకోవడానికి ఆట స్థలాలు కూడా లేనటువంటి పరిస్థితి కనిపిస్తుంది. ఫీజుల నియంత్రణ విషయానికి వస్తే ప్రైవేట్ యాజమాన్యాలు గవర్నింగ్ బాడీ నిర్ణయించే ఫీజుల కంటే ఎక్కువ వసూలు చేయకూడదని 1994 ఏర్పాటు చేసిన జీవో నెంబర్ 1లో స్పష్టంగా తెలియజేసిన కూడ ఏమాత్రం పాటించకుండా ఈ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అడ్మిషన్ చేసుకునే క్రమంలో ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తూ విద్య హక్కు చట్టానికి విరుద్ధంగా స్క్రీనింగ్ టెస్ట్‌లు తల్లిదండ్రులు ఇంటర్వ్యూల ఆధారంగా విద్యార్థులకు అడ్మిషన్ చేసుకుంటున్నారు. తమ పిల్లలకు మంచి విద్యను అందించాలన్న తల్లిదండ్రుల కోరికను మంచి అవకాశంగా భావించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వసూలు పాల్పడుతున్నారన్నారు. కాబట్టి తక్షణమే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలలో ఫీజులు వసూళ్లపై జిఓ నెంబర్:-1లోని సెక్షన్ -11 ప్రకారం గవర్నింగ్ బాడీ చేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి సంవత్సరం తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, విద్యావేత్తలు, జిల్లా కలెక్టర్, జడ్జి కమిటీ సభ్యులుగా ఉన్న వారితో జిల్లా ఫీజుల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సాయి ఉదయ్ జిల్లా సహాయ కార్యదర్శి అంజి నగర నాయకులు ఆర్యన్ పథ్వీ పాల్గొన్నారు..

డిఇఒకు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అంబేద్కర్ నాటక ప్రదర్శనకు ఉల్చాలలో స్థల పరిశీలన

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి మాసోత్సవాలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శించబోతున్న హక్కుల ప్రధాత అంబేద్కర్ జీవిత కళారూపం ప్రదర్శనకు కర్నూల్ మండలం ఉల్చాల గ్రామంలో కెవిపిఎస్, డివైఎఫ్ఐ నాయకత్వ బృందం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఆనంద్ బాబు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి రాఘవేంద్ర, ఉపాధ్యక్షులు అబ్దుల్లా, కెవిపిఎస్ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు రంగన్న, విక్రమ్, ఉపాధ్యక్షులు లచ్చప్ప గ్రామంలోని రైతు భరోసా కేంద్రం వద్ద ఉన్న పార్కును పరిశీలించారు.

వారు మాట్లాడుతూ ఈనెల 22 నుండి మొదలవుతున్న సామాజిక చైతన్య సాంస్కృతిక ఉత్సవాలలో భాగంగా ఆధునిక హంగులతో కూడిన అంబేద్కర్ నాటకం సంఘం శరణం గచ్చామి కళారూపాన్ని నెలన్నర రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శిస్తున్నామన్నారు. కర్నూల్ జిల్లా నుండి ప్రారంభమవుతున్న ఈ కళా ప్రదర్శనలు ఏప్రిల్ 22న కర్నూలు మండలం ఉల్చాల గ్రామం నుండి మొదలవుతుందన్నారు. 23న మాధవరం ,24న ఎమ్మిగనూరు, 25న ఏనుగు బాల, 26న కర్నూల్ నగరంలో నాటకాలు నిర్వహించి నంద్యాల జిల్లా లోకి జాతా ప్రవేశిస్తుందన్నారు. కెవిపిఎస్, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 22న ఉల్చాల గ్రామంలోని రైతు భరోసా కేంద్రం వద్ద ఉన్న పార్కులో ప్రదర్శించే అంబేద్కర్ నాటకాన్ని అందరూ చూసి జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు బజారి, ప్రభాకర్ ,డివైఎఫ్ఐ నాయకులు ప్రకాష్, అంజి పాల్గొన్నారు.

17న సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - మద్దికెర

మద్దికెర మండల పరిషత్ కార్యాలయం నందు ఈనెల 17న గురువారం ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం ఉంటుందని ఎంపీడీవో కొండయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులందరు ప్రగతి నివేదికలతో హాజరు కావాలని కోరారు. మండలంలోని ప్రజాప్రతినిధులు సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తదితరులు తప్పక హాజరు కావాలని కోరారు.

పార్కు నిర్మాణం నిలిపివేయాలి

సిపిఎం ఓల్డ్ సిటీ కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని ఆనంద్ థియేటర్ ఎదురుగా నిర్మిస్తున్న పార్కును తక్షణమే నిలిపివేయాలని సిపిఎం నగర కార్యదర్శి ఎం. రాజశేఖర్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.ఎం. డిషరీఫ్, కె.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కర్నూలు నడిబొడ్డున హంద్రీ నది ప్రవహిస్తుండగా, ఆ నదిని ఆక్రమించి పార్కు నిర్మిస్తామని చెప్పడం హాస్యాస్పదమని వారు అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం ప్రతినిధి బృందం ఆనంద్ థియేటర్ ఎదురుగా నిర్మిస్తున్న పార్కు స్థలాన్ని పరిశీలించింది. వారు మాట్లాడుతూ, 2007 , 2009 సంవత్సరాలలో హంద్రీ నది పొంగి నగరమంతా జలమయమైన విషయం నగరపాలక మండలికి , మున్సిపల్ అధికారులకు తెలియకపోవడం విచారకరమని అన్నారు. ఆనంద్ థియేటర్ ముందు దుర్వాసన, భరించలేని కంపు వెదజల్లుతున్న ప్రాంతంలో పార్కు నిర్మించడం ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేయడమేనని వారు స్పష్టం చేశారు. కర్నూలు నగరంలోని ఏ చిన్న పిల్లవాడిని అడిగినా అది అసాంఘిక కార్యకలాపాల ప్రాంతమని చెబుతాడని వారు పేర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న ప్రాంతంలో పార్కు నిర్మించి ప్రజలకు ఆహ్లాదం పంచుతామంటే, ఆ దుర్వాసనలో, ఆ కంపులో, ఆ అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్న చోట ప్రజలు ఏ విధంగా ఆనందిస్తారని వారు ప్రశ్నించారు. ఈ నిర్మాణానికి జలమండలి అనుమతి ఉందా అని మున్సిపల్ అధికారులను వారు ప్రశ్నించారు. బడుగు, బలహీన, పేద ప్రజలు నది పరివాహక ప్రాంతంలో ఎక్కడైనా గుడిసెలు వేసుకొని జీవనం సాగిద్దామనుకుంటే, ఇరిగేషన్ అధికారులు పోలీసులను తీసుకొచ్చి వారి గుడిసెలు తొలగించిన అనేక సందర్భాలను చూశామని వారు గుర్తు చేశారు. కానీ, పార్కు పేరుతో కబ్జా చేస్తున్న నగర పాలక సంస్థ అధికారుల చర్యలు ఇరిగేషన్ అధికారులకు పట్టవా అని వారు నిలదీశారు. ఒకవేళ ఇరిగేషన్ అధికారులు అనుమతి ఇచ్చి ఉంటే తక్షణమే దానిని రద్దు చేయాలని, నగర ప్రజల ధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడాల్సిన బాధ్యత సిపిఎం ఉందని అన్నారు. నిజంగా పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదం పంచాలనుకుంటే, అనేక ప్రాంతాలలో పార్కులు శిథిలావస్థకు చేరుకున్నాయని, పిచ్చి మొక్కలు, కంపచెట్లు పెరిగాయని, వాటిని ముందు పరిశుభ్రం చేసి ప్రజలకు ఆహ్లాదం పంచాలని వారు కోరారు. హంద్రీ ఒడ్డున ఆనంద్ థియేటర్ ఎదురుగా నిర్మిస్తున్న పార్కు నిర్మాణాన్ని ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె. రామకృష్ణ, పార్టీ నగర నాయకులు మహబూబ్ బాషా, వసీం బాషా భాయ్ తదితరులు పాల్గొన్నారు

శ్రీ చైతన్య కర్నూలు విద్యార్థుల అలుపెరగని విజయం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఇంటర్ ప్రథమ , ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని శ్రీ చైతన్య కళాశాలల ఎజిఎం. మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ విభాగంలో ఎంపిసిలో తమ విద్యార్థి ఎం.లహరి 991 మార్కులు, ఎమ్. అఫ్రా సనా మార్కులకు గాను 990 మార్కులు, బైపిసిలో తమ విద్యార్థిని ఎస్ఎన్.హర్శితా యాదవ్ 988 మార్కులు, ఎమ్. మోనికా జాదవ్ 988 మార్కులు, జూనియర్ విభాగం నందు ఎంపిసిలో తమ విద్యార్థులు 470 మార్కులకు గాను డి.గౌరి ప్రశాంత్ 466 మార్కులు, జి. లావన్య 466 మార్కులు, ఎస్. దేవ వర్షిని రెడ్డి 466 మార్కులు, జూనియర్ బైపిసి విభాగం నందు 440 మార్కులకు కె.భావన 436 మార్కులు, బి. జ్వలిత 436 మార్కులతో కర్నూలు జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించినట్లు ఎజిఎం తెలిపారు.ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను , వారి తల్లిదండ్రులను ఆయన అభినందించారు. ఈ అభినందన సభలో కళాశాల డీన్స్ బాలాజీ, సరళ గారు, కల్యాణ్ బాబు , ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో ఎజిఎం, అధ్యాపకులు

అశోకా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఈ క్యూబ్ 2025

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

అశోకా మహిళా ఇంజనీరింగ్ కళాశాల వార్షిక కార్యక్రమంగా నిర్వహించిన ఈ క్యూబ్ 2025 ఉత్సవాలు ఏప్రిల్ 8 నుండి 12వ తేదీ వరకు వైభవంగా జరిగాయి. ఐదు రోజుల వేడుకల్లో విద్యార్థినులు సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఉత్సవాలకు చెన్నై కుల్ఫీ ప్రధాన స్పాన్సర్గా, ఆగస్ట్ ఒవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ సహ స్పాన్సర్గా వ్యవహరించారు. ఉత్సవాలు రంగురంగుల ప్రారంభ వేడుకతో మొదలయ్యాయి. ఆ తర్వాత స్కూల్ డేస్ గుర్తు తెచ్చేలా డ్యాన్సు, పాటలు, స్కిట్స్, సందడి, ఆటపాటలతో కళాశాల మొత్తం పండగలా మారింది. విద్యార్థినుల నృత్యాలు, పాటలు, నాటకాలు అలరించాయి. ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ గౌరు వెంకట్ రెడ్డి హాజరయ్యారు. మహిళా విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో తమ లక్ష్యాలను చేరుకోవాలని, విద్య ద్వారా సాధికారత సాధించాలని వారు సూచించారు. వివిధ పోటీలలో విజయం సాధించిన విద్యార్థినులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. చైర్మన్ అశోక్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అశోకా మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యకు నూతన దృక్పదాన్ని అందించడంలో, విద్యార్థినులలో నైపుణ్యాలను పెంపొందించడంలో ఎప్పుడూ ముందుంటుందన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. నవీన్, వైస్ ప్రిన్సిపల్ డా. శివ కుమార్, సీ.ఈ.ఓ. హారిస్ కృష్ణ మాట్లాడారు.

రెపరెపలాడిన ఎఐకెఎస్ జెండాలు

- జిల్లాలో పలుచోట్ల జెండావిష్కరణలు

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

కర్నూలు జిల్లాలో నలుదిక్కుల ఎఐకెఎస్ పతాకాలు ఎగురవేసినట్లు ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు. 1936 ఏప్రిల్ 11న ఎఐకెఎస్ ఆవిర్భవించిందని, నేటి వరకు మొక్కవోని దీక్షతో రైతాంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాడు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకొని 2020లో వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన రైతుల పోరాటం అద్వితీయమని చెప్పారు. రోజురోజుకు రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని, నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. రైతులు పోరాడి సాధించుకున్న చట్టాలను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. భూసేకరణ సమయంలో రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతున్నారన్నారు. సోలార్ పరిశ్రమ కోసం, ఆరు లైన్ల రోడ్డు కోసం, నాలుగు లైన్ల రోడ్డు కోసం, పరిశ్రమల హబ్ కోసం రైతుల నుంచి భూములు తీసుకుంటున్నారన్నారు. పంచలింగాల, తాండ్రపాడు గ్రామాల్లో రైల్వే కోచ్ కోసం తీసుకున్న భూములకు తక్కువ పరిహారం ఇస్తే రైతులందరూ సంఘటితంగా ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే న్యాయస్థానం కేసు విచారించి రూ.1,38,72,000 ఇవ్వాలని కోర్టు ఆదేశించిందని తెలిపారు. ఈ తీర్పును ఇప్పటివరకు అమలు చేయలేదని, 49 మంది రైతుల నుంచి 119 ఎకరాలు ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు, జిల్లా సహాయ కార్యదర్శులు కె.మల్లయ్య, కోటకొండ సూరి, ఉపాధ్యక్షులు ఎమ్మిగనూరు హనుమంతు, ఆలూరు హనుమంతు, పత్తికొండ రంగారెడ్డి, సిద్ధయ్య గౌడ్, తాండ్రపాడు సర్పంచి బాలపీరా, బొల్లవరం కృష్ణ, నన్నూరు మధు, గొంది పర్ల మాజీ సర్పంచి ఆంజనేయులు, ఎమ్మిగనూరు లక్ష్మీ నరసయ్య, చిరుమాను దొడ్డి రంగస్వామి, ఆలూరు వీరన్న, కౌతాళం ఈరన్న, హోళగుంద వెంకటేశులు, వనజ, గార్గేయపురం మృత్యుంజయ, ఆంజనేయులు, తుగ్గలి శ్రీనివాసులు, ఎర్రగుడి కొండారెడ్డి, కోడుమూరు మనోహర్, కోసిగి వీరేష్ పాల్గొన్నారు.

ఉర్దూ యూనివర్సిటీ నిర్వహణ వేగవంతం చేయాలి

టీడీపీ మైనారిటీ విభాగం డిమాండ్‌బీ ప్రభుత్వ కళాశాల పరిశీలన

ప్రజాశక్తి -కర్నూలు క్రైమ్

డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ నిర్వహణ ప్రక్రియను వేగవంతం చేయాలని టీడీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మన్సూర్ అలీ ఖాన్ డిమాండ్ చేశారు. కాలేజియేట్ విద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా యూనివర్సిటీ నిర్వహణను నగరంలోని ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో చేపట్టాలని సంబంధిత అధికారులకు లేఖ రాసిన నేపథ్యంలో మన్సూర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో మైనారిటీ విభాగం నాయకులు అబ్బాస్, నౌషాద్, రబ్బాని, ఇబ్రహీం, రమీజ్ తదితరులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని పరిశీలించారు. అనంతరం క్లస్టర్ యూనివర్సిటీ అధికారులకు ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తున్న కోఆర్డినేటర్‌ను సస్పెండ్ చేయాలి

- యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

పేదల ఆరోగ్యంతో వ్యాపారం చేస్తూ మోసం చేస్తున్న వారిపై విజిలెన్స్, ఎసిబి దాడులు చేయాలని, కమిషన్లకు హాస్పిటల్స్‌తో కలిసిపోయిన అవినీతి ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్‌ను సస్పెండ్ చేయాలని, లేదంటే జిల్లా వ్యాపితంగా దశల వారీ ఆందోళనలు చేస్తామని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు హెచ్చరించారు. శనివారం బిర్లాగేట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఆరోగ్యశ్రీకి సంబంధించిన హాస్పిటల్స్ నుంచి బెడ్ స్ట్రెంత్‌నూ బట్టి, ఆరోగ్యశ్రీ సక్రమంగా నడవడం లేదంటూ అవినీతికి పాల్పడుతున్న ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్‌ను సస్పెండ్ చేసిన తర్వాత ఎంక్వయిరీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నెలా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ ఇంటికి వెళ్లి హాస్పటల్ మేనేజ్మెంట్లు డబ్బులు ఇస్తున్నాయని తెలిపారు. ఆరోగ్యశ్రీకి సంబంధించిన రోగి దగ్గర ఆరోగ్యశ్రీ వైద్యం డబ్బులు కాక హాస్పిటల్ వారు డబ్బులు వసూలు చేస్తు ఆరోగ్యశ్రీని సరైన మార్గంలో అమలు చేయకపోతే కూడా వారికి మద్దతు పలికి కమిషన్ తీసుకొని నిర్వహణ చేసే విషయంలో విఫలమయ్యారని తెలిపారు. తక్షణమే ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని కోరారు. లేకపోతే కలిసి వచ్చే విద్యార్థి, యువజన సంఘాలను కలుపుకొని ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఇంటర్ ఫలితాల్లో మెరిసిన 'మోషన్ కళాశాల' విద్యార్థులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఇంటర్ ఫలితాలలో మోషన్ జూనియర్ కళాశాల విద్యార్థుల విజయభేరి మోగించారని కర్నూలు కళాశాల డైరెక్టర్స్ విజయ శేఖర్, డాక్టర్ కిషన్, డాక్టర్ వెంకటేష్, పృథ్వి సాయి గణేష్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ ఎంపీసీలో బి.రాగ కీర్తన 981, బైపీసీలో సిహెచ్.సాదృశ్య 988, జూనియర్ ఎంపీసీలో 464 మార్కులతో కె.కీర్తన, ఎం. తేజషు, మరియు బి. ఆదిత్య, బైపీసీలో 434 మార్కులతో పి. జీనాథ్ అమన్ టాపర్‌గా నిలిచారన్నారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకులందరికీ అభినందనలు తెలియజేసారు.

పోస్టర్‌ను విడుదలచేస్తున్న డిఎస్ఎల్వి నరసింహులు, ఎస్పి విక్రాంత్‌పాటిల్

ప్రజల సంతృప్తే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

ఆరోగ్య సేవల్లో ప్రజల సంతృప్తే ప్రభుత్వ లక్ష్యమని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డిఎస్ఎల్వి నరసింహులు పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాదిపథులు తమ విభాగాల సిబ్బంది ద్వారా నిర్దిష్ట పని గంటలలో ఎన్ని గంటలు సమర్ధ వంతంగా పని చేశారన్నది ముఖ్యమన్నారు. కాలేజీ, హాస్పిటల్లో విభాగాల మధ్య సమన్వయం ముఖ్యమని, రోగుల సేవల విషయంలో రోగులకు ఇబ్బంది లేకుండా ఆయా విభాగాలు సర్దుబాటు చేసుకొని సేవలు అందించాలని కోరారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ, సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ ప్రకాష్, వివిధ విభాగాల విభాగాధిపతులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వ్యసనానికి గురికావద్దు

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

అతిగా మద్యం సేవించి వ్యసనానికి గురి కావద్దని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ జిల్లా సూపరింటెంట్ మధ్య సుధీర్ బాబు అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు అన్నారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ కర్నూలు, కేర్ కమిటీ మెంబర్, అనంత ఎడ్యుకేషనల్, రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్, ఆల్కహాల్ అనామలీస్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మద్యపాన వ్యసనం వల్ల దుష్పరిణమాలు దానివలన సమాజంలో ఎదురయ్యే సమస్యలు, వ్యసన విముక్తికి గల అవకాశాలను గురించి అవగాహన కార్యక్రమాన్ని ఆ శాఖ జిల్లా కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి మచ్చ సుధీర్ బాబు మాట్లాడుతూ వ్యసనం నుండి విముక్తి పొందాలన్నారు. వ్యసనపరులను ఎక్సైజ్ శాఖ డి అడిక్షన్ సెంటర్లలో చేర్పించి వారికి వ్యసన విముక్తికి అన్ని విధాలా తోడ్పాటు అందిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, జనార్ధన్, రామకృష్ణారెడ్డి, రాజశేఖర్ గౌడ్, ఎక్సైజ్ సీఐలు చంద్రహాస్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

'పుస్తకం నానేస్తం' కవితా సంపుటి ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

టిజివి కళా క్షేత్రం మినీ థియేటర్‌లో డాక్టర్ బివి. స్వరూప్ సిన్హా కవితా సంపుటి పుస్తకం నా నేస్తం పరిచయ సభ నిర్వహించారు. ఇటీవల స్వర్గస్తులైయిన ప్రముఖ రవహాయిత కె. విజయ ప్రసాద్ నివాళి సమర్పించే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రముఖ రచయిత డాక్టర్ హరికిషన్ అధ్యక్షత వహించగా, డాక్టర్ చంద్రమౌళిని కవితా సమీక్ష చేశారు. విశాల వియోగి, వయోల సిన్హా యితర కవులు, రచయితలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దేవీ ప్రసన్న సాహితీ సంస్థ నిర్వహించింది.

ఒకేషనల్ కళాశాల విద్యార్థులు ప్రతిభ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలోని బి.క్యాంపు ఒకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.నాగస్వామి నాయక్ పేర్కొన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో సంవ 173 మంది విద్యార్థుల పరీక్షలకు హాజరు కాగా 142 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు అన్నారు. 82.08శాతం ఉత్తీర్ణత శాతం నమోదయింది. మొదటి సంవత్సరంలో 238 మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకాగా వారిలో 173 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను జిల్లా వృత్తి విద్యాధికారి పరమేశ్వర్ రెడ్డి అభినందించారు.

ఎమ్మెల్సీ బిటి.నాయుడుకు నేడు సన్మానం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు జిల్లా పరిషత్ సమావేశం హాల్‌లో ఎమ్మెల్సీ బిటి. నాయుడుకు 13న ఆదివారం సన్మాన చేయనున్నట్లు టిడిపి జిల్లా అధ్యక్షులు పి.తిక్కారెడ్డి తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన మంత్రులు టిజి.భరత్, ఎన్ఎండి. ఫరూఖ్, బిసి. జనార్దన్‌రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, నియోజకవర్గాల పార్టీ ఇన్చార్జిలు, వివిధ రాష్ట్రస్థాయి కార్పోరేషన్ల చైర్మన్లు, హాజరుకానున్నారని పేర్కొన్నారు. టిడిపికి చెందిన వివిధ స్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కె.నాగేంద్రకుమార్, జె.పుల్లయ్య, అమడగుంట్ల వెంకటేశ్వర్లు, ఎల్‌వి.ప్రసాద్, బేతం కృష్ణుడు, ఎస్.షేక్షావలి పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన ఒకటో వార్డు కార్పొరేటర్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరం 1వ వార్డు కార్పొరేటర్ పి.షాషావలి తాడేపల్లిలో వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.

కరెంటు స్తంభాలను తొలగించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రోడ్డుపై పడిన కరెంటు స్తంభాన్ని వెంటనే తొలగించాలని సిపిఎం మండల కార్యదర్శి బి నాగన్న పేర్కొన్నారు. సోమవారం ఓర్వకల్లు గ్రామంలోని బైరెడ్డి కాలనీలో స్థానికులతో కలిసి నడిరోడ్డు పైన ఉన్న కరెంటు స్తంభాన్ని ఆయన పరిశీలన చేశారు. బి నాగన్న మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం గ్రామీణ ఉపాధి హామీ కింద సిసి రోడ్ల నిర్మాణం చేపట్టారన్నారు. ఆ సందర్భంగా అనేక సంవత్సరాలుగా నడిరోడ్డుపై ఉన్న కరెంటు స్తంభాన్ని కాంట్రాక్టర్ తొలగించకుండా రోడ్డు పనులు ముగించుకొని వెళ్లారని, దానివల్ల అటుగా వెళ్లే ఆటోలు ట్రాక్టర్లు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే నడి రోడ్డుపై ఉన్న స్థలాన్ని తొలగించాలని ఆయన విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ఆయన వెంట ఇమామ్ హుస్సేన్ అమిరుణ్ బి, మద్దిలేటి, నాగరాజు, అమిదాబిం, రామేశ్వరమ్మ, స్థానికులు పాల్గొన్నారు.

విద్యార్థులో కలిసి కేక్ కట్ చేస్తున్న డాక్టర్ ఆదిమూలపు సతీష్

మైపర్ లో ఘనంగా ఫేర్వెల్ డే

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలోని ఏ క్యాంపులోని మైపర్ ఫార్మసీ కళాశాలలో శనివారం ఫేర్వెల్ డే ఫంక్షన్ ఘనంగా నిర్వహించారు. థర్డ్ ఇయర్ బిఫార్మసీ వాళ్ళు ఫైనల్ ఇయర్ బి ఫార్మసీ వాళ్లకు ఫేర్వెల్ డే కండక్ట్ చేశారు. ముఖ్యఅతిథి డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉద్యోగులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ స్టెల్లా సతీష్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. మహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కాసర్ల సురేష్, అకాడమిక్ డీన్ డాక్టర్ రాజ్ కుమార్, రఘువీర్, ఇతర అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఇంటర్ ఫలితాల్లో 'నారాయణ' జయభేరి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

అభినందన సభలో డిజిఎంలు, అధ్యాపకులు, విద్యార్థులు

ఇంటర్ ఫలితాలలో కర్నూలు నారాయణ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో జయభేరి మోగించారని కళాశాలల కోర్ డీన్ పి.లింగేశ్వర రెడ్డి తెలిపారు. శనివారం కళాశాలలో విద్యార్థిని విద్యార్థులను ఆయన అభినందించి మాట్లాడారు. సీనియర్ ఎంపీసీలో షేక్.జోహా 990, బి. గోపినాథ్ 990, పి.హారిణి 989, బి. స్పందన 989, కె. చరణ్ కుమార్ 989, 990 మార్కుల పైన ఇద్దరు, 980 మార్కుల పైన 110 మంది, 970 మార్కుల పైన 290 మంది, 950 మార్కుల పైన 640 మంది, 900 మార్కుల పైన 1359 మంది విద్యార్థులు, సాధించారని చెప్పారు. బైపీసీలో డి.అఖిల 989, వి. దీపిక 988, యు.శ్రీఅనన్య 988, ఎమ్. నాజ్నీన్ ఫజల్ 988తో పాటు 980 పైన 36 మంది, 950 మార్కుల పైన 163 మంది విద్యార్థులు సాధించారని చెప్పారు. జూనియర్ ఎంపీసీలో: యన్. శివ చక్రధర్ 467, ప్రణతి 466, రూపా పటేల్ 466 మార్కులు మరి ఎన్నో 460 మార్కుల పైన 229 మంది, 450 మార్కుల పైన 628 మంది, 440 మార్కుల పైన 939 మంది, 400 మార్కుల పైన 1824 మంది విద్యార్థులు సాధించారన్నారు. బైపీసీలో ఎం.సహారా 436, జి.సరియు 436 టి.సతీష్ రెడ్డి 435,కె.అభినయ 435 మరి ఎన్నో 436 పైన ఇద్దరు,435 పైన నలుగురు, 400 మార్కుల పైన 273 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డిజిఎం టి.గోవర్ధన్ రెడ్డి, డీన్‌లు కె.ఆంజనేయ రెడ్డి, సి. విశ్వనాథ్ రెడ్డి, డి. వేణు గోపాల్ రెడ్డి, కె. వెంకటేశ్వర్లు ప్రిన్సాల్స్ పి. సూర్య కుమారి, కె. హావిల సామ్రాట్, పి. సుజాత, బి. విజయ మోహన్, ఎన్. సారిక, ఎ. సుధాకర్ రెడ్డి, జి. జయరామి రెడ్డి, సి. సాంబశివా రెడ్డి, షేక్. కైరునీసాబీ, ఎ. సరిత, కె. కృష్ణ రెడ్డి, ఎమ్. రామ్ మోహన్ రెడ్డి, సి. సుబ్బారాయుడు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో రవీంద్ర కళాశాలల ప్రభంజనం

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

అభినందన సభలో జి.పుల్లయ్య , వంశీధర్, సురేంద్రనాథ్‌రెడ్డి, విద్యార్థులు

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో రవీంద్ర , శ్రీకృష్ణ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులతో పాటు జిల్లాస్థాయి ప్రథమ స్థానం సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మోహన్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడమే కాక జిల్లా స్థాయిలో రవీంద్ర జూనియర్ కళాశాలను ప్రథమ స్థానంలో నిలిపిన కె.రాజేశ్వరి (992మార్కులు)ని ప్రత్యేకంగా అభినందించారు. మనం అనుకుంటే సాధించలేనిది ఏమీ లేదని మన ఫలితాలు ఎవరికీ పోటీ కావని మనకు మనమే గట్టి పోటీ ఇస్తూ జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందిన బాలికల జూనియర్ కళాశాలలుగా రవీంద్ర, శ్రీకష్ణ జూనియర్ కళాశాలలు నిలిచాయని పుల్లయ్య హర్షం వ్యక్తం చేశారు. సీనియర్ ఎంపిసి విభాగంలో కె.రాజేశ్వరి (992),షేక్ రుక్సానాబీ (987),షేక్ అఫ్రీన్ (985)బి.శివ మనీష (983)షేక్ హఫ్స(982)..... బైపిసి విభాగంలో బి.వెన్నెల (986) హర్సియా సుల్తానా (984) వంటి మార్కులు సాధించి ప్రథమ వరుసలో నిలిచారన్నారు. జూనియర్ ఎంపిసి విభాగంలో వి. పూజిత (465) జె.సాహితీ (465)కె. హారిక (464) పి. సుహానా (464) ఎం. హాసిని (463) ఎ. పావని (463) టి.హర్షిత (463) ... బైపిసి విభాగంలో షేక్ అయేషా సదాఫ్ (429) కె.అక్సామదియా (425) కె.హిమశ్రీ (421) ఎస్.షాజియా (421) మార్కులతో ప్రథములుగా నిలిచారన్నారు. ఈ అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను , అందుకు చక్కటి తర్ఫీదు ఇచ్చిన అధ్యాపకులను జి పుల్లయ్య, చైర్మన్ జివిఎం.మోహన్ కుమార్, అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మోహన్, వైస్ చైర్మన్ జి.వంశీధర్, కళాశాలల సమన్వయకర్త డి.సురేంద్రనాథ్‌రెడ్డి, ప్రిన్సిపల్ ప్రసాద్‌రెడ్డి అభినందించారు.

అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించాలి

విగ్రహం వద్ద బహిరంగ సభలకు అనుమతివ్వాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనెల 14న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు డిమాండ్ చేశారు. శనివారం కర్నూల్ నగరంలోని స్థానిక డిసిసి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేయకూడదని ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వడం బాధాకరమన్నారు. గత 30 సంవత్సరాలకు పైగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, దామోదర్ సంజీవయ్య విగ్రహాల దగ్గర మీటింగులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దళితుల కోపానికి గురి అయితే ఎవరూ ఆపలేరని కాబట్టి వెంటనే అంబేద్కర్ విగ్రహం దగ్గర 14న బహిరంగ సభ జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నాయకల్లు సోమ సుందరం, ఎమ్మార్పీఎస్ సుధాకర్, రాయలసీమ మాదిగ, దండోరా ప్రధాన కార్యదర్శి ఎద్దుల త్యాగరాజు, మధు పాల్గొన్నారు.

పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదం

అధికారులు స్పందించాలని పిపిఎస్ఎస్ డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

పూర్తిగా ఒరిగిన విద్యుత్ స్తంబాన్ని పరిశీలస్తున్న పిపిఎస్ఎస్ నాయకులు

జాతీయ రహదారి సమీపంలోని విష్ణు టౌన్ షిప్ కాలనీలో హై టెన్షన్ విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసిన 50 అడుగుల ఎత్తైన భారీ విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయి కిందపడే ప్రమాదం ఉంది. ప్రాణ నష్టం జరగకముందే ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి కొత్త స్తంభాలు వేయాలని స్థానిక కాలనీ ప్రతినిధులు పివి. మధుసూదన్ రావు, టి. సూర్యనారాయణ, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పి.వంశీ, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, కె. అనిల్ కోరారు. శనివారం స్థానికులతో కలిసి పిపిఎస్-ఎస్ ప్రతినిధి బృందం ఆ కాలనీలో పర్యటించింది. వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో విద్యుత్ తీగలు తెగిపడ్డాయని, గాలి వాన వీచినప్పుడు విద్యుత్ స్తంభాలు కింద పడే ప్రమాదం ఉందని తెలిపారు. హై టెన్షన్ తీగల కోసం ఏర్పాటు చేసిన భారీ విద్యుత్ స్తంభాలు కింద పడితే వాటి సమీపంలోని గృహాలకు సరఫరా చేసే విద్యుత్ వైర్లు దెబ్బతిని వందలాది కుటుంబాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయే ప్రమాదం కూడా ఉందని హెచ్చరించారు. విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీరు, ఇతర ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకొని కాలనీలో పర్యటించి, ప్రమాదం పొంచి ఉన్న భారీ విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు వేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి కాలనీ ప్రజలకు అవసరమైనంత నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో ఎన్.రఘురాం రెడ్డి, కె.రాఘవేంద్ర, ఎస్.రమణ గౌడు, ఎండి.యూనుస్, షేక్ అన్వర్‌బాష, ఎన్. దశతరామిరెడ్డి, ఎల్. నయూం, ఎండి. ఆజిబాష పాల్గొన్నారు.